Regd. No. H/NL 18

ఎడిషన్ 50 పైసలు

శుక్రవారం 30-9-1977

CAR FOR SALE
Standard 8
Tip-Top Condition
Please Contact
RELIANCE
AUTO MOBILES
Trunk Road
NELLORE
Telephone No. 47

ప్రజాశక్తి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 38

త్వరలో
టెలివిజన్ స్కీమ్
నెలకు రూ 100 లతో మీ యింట
భారత్, టెలివిస్టా,
లేక
ఫారిన్ టెలివిజన్‌లకు
ఎ. బి. టెలివిజన్
ఎ-9, అరవిందోనగర్, ఫోన్ 935
నెల్లూరు.

చెన్నా రెడ్డి ధోరణి గోడ మీది పిల్లి వాటంగా వుంది!

(మా ప్రత్యేక రాజకీయ విలేఖరి)

రాష్ట్ర కాంగ్రెసు, రాష్ట్ర జనతాపార్టీ రాజకీయాలు పూర్తిగా వేడ్డాయి. మొత్తం మీద రాష్ట్ర జనతాపార్టీ సభ్యుల సంఖ్య 686 పెంచి 67 మంది తాత్కాలిక ప్రకటించారు. దానితో రాష్ట్రపార్టీ భవిష్యత్ స్వరూప స్వభావాలు ప్రస్ఫుటమైనాయి.

కొత్తగా మిలీకో శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులనుకూడా చేర్చుకున్నారు. అయినా అందరికీ కాంబినేషన్లు అందలేదు. తెలంగాణాలో సోషలిస్టులకు ముఖ్యంగా హైదరాబాదువారు చాలా మందికి ప్రాతినిధ్యం దొరికింది. మంత్రిత్వం మానుకొనివచ్చిన సాగి సూర్యనారాయణ రాజుకుకూడా స్థానం దొరికింది. తెన్నేటి కొన్నాళ్ళు చూత్రమే అధ్యక్షుడుగా వుండి గవర్నరుగా వెడతారట.-అనే వదంతులను జనతాపార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ దృష్టికి తీసుకొనివస్తే తనకేమీ తెలియ

—కారన 6వ పేజీలో



ఏ. సి. వర్ధంతి సభలో ఉపన్యసిస్తున్న మంత్రి శాట్రు శ్రీరామమూర్తి. వేదికపైన —డాక్టరు వెంపాడ గోపాలరెడ్డి, వెన్నెలకంటి రామయ్య, ఆనం వెంకటరెడ్డి, మరుపూరు కోదండరామరెడ్డి, ఎం. ఎల్. ఎ. వెంకురామయ్య.

బంధుమిత్ర ప్రేమాస్పదుడు–
సజ్జన సౌజన్యమూర్తి–
మా మార్గదర్శి, శ్రేయోభిలాషి–

శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి

భౌతికంగా మమ్ములవీడి సంవత్సరమైంది.

తే 4-10-77 దిన ప్రథమ వర్ధంతి

తాళ్ళపూడిలో మా స్వగృహమున జరుగును.

ఈసందర్భంలో
ఆయన పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి.

—బంధుమిత్రులు.



జనతాప్రభుత్వం నిషేధించిన నాలుగు పుస్తకాలు- వెనుక ఎవరి అదృశ్యహస్తం?

"అసలింతకు మనకు ఏది ఏది నిషిద్ధమో" అన్నట్లు తయారు కాబోతుందా మన మొదటి మాతృభూమి జనతా ప్రభుత్వ? కాకపోతే, ఎవరో అనామకులు, ఆయా పేరు లేనివారు ఒక అర్థం పర్థం లేని ఫిర్యాదుచేస్తే, దాన్ని ఆధారంచేసుకొని, వెంటనే నాలుగు సుప్రసిద్ధ చరిత్ర గ్రంథాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేయటమేమిటి? ఎక్కడైనా ఉందా ఈ న్యాయం? ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఉందా ఈ సంప్రదాయం? 'నిషేధం' అనేమాట ఎక్కడ చెప్పినట్లుగా పరికాదని ఎవరైనా అభ్యంతరం చెప్పేనేమో; నన్ను కేవలం నుంచి ఉపసంహరింపచేయడం-అందాం. మాట ఏదైతేనేంగానీ, ఫలితం మటుకు ఒకటే! ఇప్పుడు ఉపసంహరింపజేశామన్నారు; రేపు అది మరికాస్త ముదిరి 'నిషేధం'దాకా వస్తుంది. తప్పదు. భావ వ్యక్తీకరణా స్వాతంత్ర్యాన్ని నకిలీసమాధిలోనుంచి తట్టిలేపి, సంపూర్ణస్వేచ్ఛను పునరుద్ధరించి, ప్రజాస్వామ్యానికి ప్రాణంపోసి నిలబెట్టిన జనతా ప్రభుత్వమే ఈ పనికి పూనుకొన్నదంటే ఈ దౌర్భాగ్యానికి ఎవర్ని నిందించాలి?

జనతాప్రభుత్వం నిషేధించిన గ్రంథాలు చిన్నాచితకా వి కావు; వాటిని రాసినవాళ్లు అనామకులు అసలేకాదు. రొమిలా థాపర్ రాసిన 'మిడీవల్ ఇండియా' (Medieval India), బిపిన్ చంద్ర రచన 'మాడర్న్ ఇండియా' (Modern India), అమలేష్ త్రిపాఠీ, బరున్ డే, బిపిన్‌చంద్ర రాసిన 'ఫ్రీడమ్ స్ట్రగుల్' (Freedom Struggle), రొమిలా థాపర్, హర్బన్స్ ముఖియా, బిపిన్ చంద్ర వ్యాస సంకలనం 'కమ్యూనలిజమ్ అండ్ ద రైటింగ్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ' (Communalism and the writing of Indian History) - ఇవి నిషేధింపబడిన చరిత్ర గ్రంథాలు. వీటిని గురించి ప్రధాని మొరార్జీ దేశాయికి ఎవరు ఫిర్యాదు చేశారో తెలియదుగానీ, వీటిలో వివాదాస్పదమైన, పాక్షిక ధోరణితో కూడిన సమాచారం చాలా ఉంది గనుక, వాటిల్లో పాఠకులకు భారతదేశ చరిత్ర మీద దురభిప్రాయం ఏర్పడగలదు గనుక,

> **మాటకచేరి**
> ★★ గోపి ★★

వీటిని వెంటనే ఉపసంహరింప జేయాల్సిందిగా విద్యాశాఖకు ఆదేశాలం వెళ్ళాయట. ఈగ్రంథాల్లో రెండు-మిడీవల్ ఇండియా, మాడర్న్ ఇండియా - ప్రధానంగా హైస్కూలు విద్యార్థులకు ఉద్దేశింపబడినవి; హెచ్చుతక్కువ పదేళ్ళుగా సర్క్యులేషన్లో ఉన్నాయి! పైగా వీటిని అనేకభారతీయ భాషల్లోకి అనువదింపజేయడం కూడా జరిగింది. ఉదాహరణకు: 'కమ్యూనలిజమ్ అండ్ ద రైటింగ్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ'ని తెలుగులోకి అనువదించే బాధ్యత మన వి. ఆర్. కాలేజి చరిత్రాధ్యాపకుడు డాక్టర్ సి. వి. రామచంద్రరావుకు అప్పగించారు; ఆయన అనువదించి పంపేశాడుకూడా. ఐతే అది అచ్చు అయ్యేలోగా ఈ నిషేధాజ్ఞ వచ్చిపడింది.

ఇంతకూ ఈ చరిత్ర గ్రంథాలలో 'నిషిద్ధ పదార్థాలు'గా సదరు ఫిర్యాదీలకు తోచినవి చాలా చిత్రంగానూ, హాస్యాస్పదంగానూ ఉన్నాయి. హిందువులను ఆకాశానికెత్తేదన్నది ఒక ముఖ్యమైన కారణం. చరిత్రను చరిత్రగా గాకుండా, హిందువుల పుక్కిటి పురాణంగా, వారి వైభవచరిత్రగా రూపొందించాలని; హిందూ రాజుల విజయాలను గొప్పలు కొండంతలుచేసి గొప్పవి చెయ్యాలని సదరు విమర్శకుల అభిప్రాయం. మహమ్మద్‌గజని హిందూ దేవాలయాలను కొల్లగొట్టడానికి వచ్చాడేగానీ, హిందూమతాన్ని నాశనం చెయ్యడానికికాదు అని రాయకూడదట. ఘోరీతో పృథ్వీరాజు యుద్ధం ఎక్కడా పేర్కొనబడలేదట - ఇటువంటి కారణాలు చూపి 'మిడీవల్ ఇండియా'ను నిషేధించాలని కోరారు. అంటే తమ మత దురభిమానం, వ్యక్తిపూజ - ఈ కోణాలనుంచి చరిత్రను రాయాలని వారి అభిప్రాయం అన్నమాట.

'మాడర్న్ ఇండియా'లో తిలక్, అరవింద ఘోష్‌లు మతపరమైన చిహ్నాలు, ఉత్సవాలతో ప్రజలను సమీకరించారని రాయడం వీరికి తప్పుగా తోచింది. ఆ నాయకులను ముస్లిమ్ వ్యతిరేకులుగా చిత్రించారని ఆరోపించారు. నిజానికి అటువంటిదేమీ జరగలేదు. వారు మతసంబంధమైన ఉత్సవాలతో ప్రజల నాకర్షించినా, "This does not mean that militant nationalists were anti-Muslim or even wholly communal. Far from it, most of them including Tilak favoured Hindu - Muslim unity. To most of them the Motherland or Bharatmatha was a modern nation being in no way linked with religion. Most of them were modern in their political thinking and not back- ward looking" అని రాశారు. ఐనా ఈ భాగాన్ని సదరు విమర్శక మహాశయులు పట్టించుకోలేదంటే, వారి మతమౌఢ్యం, హిందూ దురభిమానం ఎంతగా పాతుకపోయిందో ఊహించుకోవచ్చు.

ఐతే అంతమాత్రాన ఈ గ్రంథాలన్నీ వివాదాతీతమైనవని ఈ కాలమిస్టు ఉద్దేశం కాదు. ఉదాహరణకు: 'కమ్యూనలిజం అండ్ ద రైటింగ్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ'లో ఔరంగజేబును, అశోకుణ్ణి ఒకేగాటన కట్టేసి; ఒకరు హిందువులను ముస్లిములుగా మారిస్తే మరొకరు బౌద్ధులుగా మార్చారు కాబట్టి, ఇద్దరూ ఇద్దరే అనే పిడివాదం వినిపించజేశారు. ఇటువంటి చిత్రమైన అభిప్రాయాలు అక్కడక్కడా కనుగొనవచ్చు; ఐతే వాటిని అకడమిక్ స్థాయిలో చర్చించాల్సిందిగానీ, పుస్తకాన్ని నిషేధించడమేమిటి?

పైగా ఈ రచయితలందరూ ముస్లిమ్ మతాభిమానులనీ, 'కమ్యూనల్' దృష్టిగలవారని ఒకవైపు అంటూనే, మరొకవైపు వారంతా కమ్యూనిస్టులనికూడా నిందించడం జరిగింది. కమ్యూనలిస్టు కమ్యూనిస్టు ఎట్లా అవుతాడో ఆ ప్రబుద్ధులకే తెలియాలి!

నిజానికి ఈ చరిత్రకారులందరూ సుప్రసిద్ధులు మాత్రమేకాదు, అభ్యుదయ

—కొరవ 8 వ పేజీలో

నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

జలుబు, తలనొప్పి, దెబ్బలు, కండరాలనొప్పి—వీటిని దివ్యంగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 76 సంవత్సరాలపైగా ఇండియా లోపలా వెలుపలా అమృతాంజనం ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలో కూడా దొరుకుతోంది.



అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను పట్టిన, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ AM-5960



నెల్లూరు శ్రీరామమూర్తి కుమారుడు యామినీచంద్ర, పి. వి. రమణయ్య కుమార్తె స్వర్ణలత వీరి వివాహం 9 వతేది నెల్లూరులో జరిగింది.

వెయ్యిరూపాయలవికాదు!

ముఁడు వర్ణాంతర వివాహాలు

ఇటీవల నెల్లూరుజిల్లాలో మూడు వర్ణాంతర వివాహాలు జరిగాయి. ఇంకా ఎన్నో జరిగివుండవచ్చు; కాని మాకు తెలిసినవి మూడు. వర్ణాంతర వివాహాలంటే, ప్రభుత్వం ఇచ్చే వెయ్యిరూపాయల పారితోషికం కోసం జరిగినవికాదు; హృదయపూర్వకంగా ప్రేమించుకొని, నిజాయితీగా చేసుకున్న పెండ్లిండ్లు.

వేదికమీద ఆదర్శాలు వల్లించి, ఇంట్లో కరడుగట్టిన ఛాందసపు ధోరణిని అనుసరించేవారు ఈ రోజుల్లో ఎక్కువ; అందునా రాజకీయవాదుల్లో మరీ యెక్కువ. నెల్లూరు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వరదూరు రామకోటయ్య ఆ కోవకు చెందినవాడుగా కనపడలేదు. ఆయన అమ్మాయి కుమార్తె, లుమంబా విశ్వవిద్యాలయం (మాస్కో) ఎం. డి. డాక్టర్ రజశ్రీ; ఆ విశ్వవిద్యాలయం ఎం. డి. యే అయిన మెదక్‌జిల్లావాసి, డాక్టర్ సజ్జాద్ జహీర్‌ను ఆ అరుణభూమిమీదనే వరించి మాతృభూమికి తిరిగివచ్చింది. ఈ అమ్మాయి కమ్మ, అబ్బాయి ముస్లిం. ఇది వర్ణాంతరమేకాదు, మతాంతర వివాహంకూడా! ఈ సందర్భంలో శ్రీ రామకోటయ్య నెల్లూరులో ఒక రిసెప్షన్ ఏర్పాటుచేశాడు కాని, కారణాంతరాలవల్ల అది జరగలేదు. లేకుంటే ఆ ఆదర్శదంపతులను చూచే అవకాశం మనకు కలిగివుండేది.

అసందర్భము, అప్రస్తుతము అయినా, ఒకమాట: కమ్యూనిస్టులకు రాజకీయంగా మాస్కో మక్కాతో సమానమనుకొంది. విద్యకు, వైద్యానికి, విజ్ఞానానికీకూడా మాస్కోకు పరుగెడతారే, అక్కడ ప్రపంచంలో ఎక్కడాలేని సుఖాలు సౌకర్యాలు వున్నాయా? ఆ ప్రయోజనాలు

> **పెండ్లిండ్లు**

కమ్యూనిస్టుల వరకే పరిమితమా? అందరికీనా? తెలియక వెలిబుచ్చుతున్న ఈ ధర్మసందేహాలను అన్యథాభావించకండి!

✳

రేబాలలో బ్రాహ్మణ - కాపు కలయిక జరిగింది. శ్రీ చదలవాడ సత్యనారాయణ కుమారుడు కృష్ణమూర్తి, శ్రీ కుండా కృష్ణారెడ్డి కుమార్తె నిర్మలను ప్రేమించి 14 తేదీ జన్నవాడలో కామాక్షితాయి సన్నిధానంలో పెండ్లి చేసుకున్నారు. అబ్బాయి, అమ్మాయిల తల్లిదండ్రులు ఈ ముచ్చట చూడలేకపోయారు; రేబాల సర్పంచ్ వగైరా గ్రామముఖ్యులంతా దగ్గరుండి వివాహం జరిపించి, ఆశీరక్షతలు చల్లారు.

✳

'జమీన్‌రైతు' సంపాదకుడు నెల్లూరు శ్రీరామమూర్తి కుమారుడు, ఆంధ్ర బ్యాంకి

-కొరవ 8 వ పేజీలో

Karnataka Bank Ltd.,

BRINDAVANAM : NELLORE.

From 1st October, 1977 onwards, our Bank will function as follows :

On week-days : 10-00 a. m. to 2.00 p. m.

On Saturdays : 10-00 a. m. to 12 noon.

—MANAGER.

Serves all YOUR Banking needs.

మండలాలు, ధరలు

ఆహారధాన్యాల ధరలనుగూర్చి, మండలాలనుగూర్చి ఆలోచనలు, చర్చలు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరంవలెనే ఈయేడూ ఆహారధాన్యాల ధరల నిర్ణాయకమండలం వచ్చే సంవత్సరానికి ధాన్యంధరలను సిఫారసుచేసింది; క్వింటాలుకు మూడురూపాయలు పెంచాలని సూచించింది. దీనిమీద రాష్ట్రాల అభిప్రాయాలు తెలుసుకొని కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించవలసివుంది. ఈ ప్రకటన అక్టోబరు మొదటివారంలో వెలువడవచ్చు.

విద్యార్థిసంవత్సరం ప్రారంభానికంతకు చేతనైనంతా ఒకే ఆహార మండలం చేయాలనే ప్రతిపాదన, అంటే కేంద్ర ప్రభుత్వానికి వున్నట్టుంది. అదిసిద్ధిస్తే ఆస్పదమవుతున్న కంట్రోళ్ళన్నిటిని రద్దు చేయడం ప్రభుత్వ ఉద్దేశ్యమని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ హైదరాబాదులో చెప్పారు. కంట్రోళ్ళేగాదు, దేశాన్నంతా ఒకే ఆహార మండలం చేయాలనే సంకల్పం ఫలవంతమైతే ఆయన చెల్లదించాడు.

రెండో ముఖ్యమైన సమస్యదే. ఇందులో రెండవది రైతుకు సాహసమును, అవసరమైన ప్రోత్సాహకరమైన ధరకు నిచ్చే విషయానికి సంబంధించినది. ఈ రెండింటిని, వారికోర్కెలని అసమంజసమైనవేమీగాదు. స్వాతంత్ర్యానంతరం, వారి ఆ కాంక్షలను, ఈ దానంతటిని, వారి నిర్ణయం తీసుకోవడం పాధ్యమైంది. మొరార్జీ వారసులకే తినిపోయేవాడుకాదు గదా!

ధాన్యం ధరలు పెరగవలసిన అవసరంమాత్రంవుంది. ప్రస్తుతం ముతక రకాలకు క్వింటాల్ 74 రూపాయలు, సాధారణరకాలకు 84 రూపాయలు ప్రభుత్వధర. ఈ సంవత్సరం క్వింటాల్‌కు మూడు రూపాయలు పెంచాలని ధరల నిర్ణయసంఘం సిఫారసుచేసింది. అంటే ముతకధాన్యాలు క్వింటాలుకు 77 రూపాయలు, దొంగసంబరాలు వగైరాలు పుట్టి రూ 740 లు అవుతుందన్నమాట. మార్కెట్‌లో వుండేధరకు దీనికి సంబంధమేలేదు. అధికసంఖ్యాక రాష్ట్రాలు క్వింటాల్‌కు మూడు రూపాయలు పెంచాలని కోరుతున్నవి; స్వాతంత్ర్యానంతరం క్వింటాల్ నూరు రూపాయలైనా వుండాలని అడిగేవున్నారు. వ్యవసాయ ఖర్చులనుబట్టి ధాన్యం ధరను నిర్ణయించాలని, స్వాతంత్ర్యం ధాన్యం ఉత్పత్తికి నూరు రూపాయలు ఖర్చుపెట్టుమని, అందువల్ల ధర కనీసం నూరురూపాయలుగా వుండాలని ఆ రాష్ట్రాలవాదం. ఈ వాదంలోని, వారి కోర్కెలోని అసమంజసమైనదేమీగాదు. స్వాతంత్ర్యం నూరురూపాయలంటే, పుట్టి రూ 850లన్నమాట. ఇని విపరీతంగానూ ఎక్కువకాదు. ప్రస్తుతం మొలగొలుకు ధర మార్కెట్‌లో పుట్టి రూ 1100 లు వుంది; ప్రభుత్వదృష్టిలో ఎట్టున్నా, వ్యాపారదృష్టిలో ముతకరకాలైన కో 29 (దొగనంబరు) ఐ. ఆర్. 8 2508 ల ధర పుట్టి రూ 850 నుండి రూ 950 వరకు వుంది. పి బి కో పోల్చినపుడు ప్రభుత్వధర రూ 850 లు వుండడంలో ఎక్కువేముంది? వ్యవసాయ ఖర్చులు క్వింటాల్‌కునూరురూపాయలనేది అతిశయోక్తిఏమీగాదు. ఎకరాకు రెండుపుట్లు వండినవాడికికష్ట. వ్యవసాయం గిట్టుబాటుగాదు. ప్రకృతి వైపరీత్యాలవల్లనో, మరే యితర కారణంగానో పుట్టెడే వండితే, అటువంటి రైతుకు నెత్తికేటుకు వస్తాయి! అందుచేత రైతుదెబ్బతిని పోకుండా వుండాలంటే, ఖర్చునూ పన్ను లేకుండా ప్రకటించే ప్రభుత్వధర పుట్టి రూ 850 లు వుండడం అవసరం.

అదీగాక ధాన్యానికి మొదట్లో ధర వుండడంలేదు. కొన్ని సంవత్సరాల్లో ప్రభుత్వం నిర్ణయించే ధరకుకూడా కొనేవాడుండడు. నెల్లూరు జిల్లాలో రాజకీయకక్షలు ఇదే జరిగింది. మనం నూటం అయిన మొటనే ధాన్యాన్ని తెగ నమ్ముకునేవాళ్లు ఎక్కువ. పేదమధ్యతరగతి రైతులు నిల్వవుంచుకోలేరు; వారి అవసరాలు అటువంటివి. ధాన్యం ధరలు జయకు మార్కెట్‌లో ఆరు మాసాల తర్వాతకాని పెరగవు. ప్రభుత్వ నిర్ణయధర తక్కువగావుంటే, సన్నకారు రైతుకు ఆ తక్కువ ధరే వస్తుంది. అదికొంత ఎక్కువగా వుంటే, ఆ కొద్ది పాటి లాభాన్నైనా అతను పొందగలుగుతాడు సన్నకారు రైతు శ్రేయోదృష్టికైనా ప్రభుత్వం ధాన్యం ధరను పెంచడం అవసరం. లెవీ సేకరణ, నిల్వలు వుంటాయి కాబట్టి బియ్యం ధరలు పెరగవు, వినియోగదారుకు ఏ మాత్రం అదనపుభారం వుండదనేది ఈ సందర్భంలో ప్రత్యేకంగా గమనార్హం.

దేశాన్నంతా ఒకే ఆహారమండలంగా చేసే విషయం లోతుగా ఆలోచించి, జాగ్రత్తగా చేయవలసిన ప్రయోగం. ఇందులో రాష్ట్రాలలోని రైతులు లాభదాయకంగానే వుంటుంది. దీనివల్ల



వ్యవసాయం ఆకర్షణీయమవుతుంది. కాని కృత్రిమకొరత, ధరలు పెరిగే ప్రమాదం వుండదా అనేభయమూ లున్నాయి. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించగలిగితే ఈ ప్రమాదాన్ని అధిగమించవచ్చు; మండలాల రద్దును విజయవంతంగా అమలుపరచవచ్చు. కాని మనకు అటువంటి రుజుత్వం వున్నదా? ఏమైనా యిది తొందరపడదగిన సమస్యమాత్రం కాదు!

★

జనతా కార్యవర్గ నిర్మాణం- ఒక విశదీకరణ

రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడుగా శ్రీ తెన్నేటి విశ్వనాథంను నియమించడం కొందరుమిత్రుల్ని ఎలుగును పట్టినట్టున్నదని, ఎక్కడా గతిలేకపోతే ఆఖర్న మొగుడే గతి అయినట్టున్నదని మీ ప్రత్యేక రాజకీయ విలేఖరి (సెప్టెంబరు 23) వ్యాఖ్యానించారు. రాష్ట్ర కమిటీ ఏర్పాటు విషయంలో వివరీతమైన కార్యం జరిగిన విషయం నిజమే. దాని ప్రభావంకూడా పార్టీ అనుకూల విస్తారంగానే వుంది. అదే ఈ ఆలస్యానికి కారణం నాయకుడు దొరకక్కాదు. శ్రీ విశ్వనాథం వ్యక్తిత్వంతోగాని, నైతికస్థాయితోగాని, రాజకీయ పరిజ్ఞానంతోగాని, పాండిత్యంతోగాని పరితాగగల నాయకుడు రాష్ట్రంలో మరొకరు లేరనడం అతిశయోక్తి కాదేమో.

జనతాపార్టీ కేంద్రంలో శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతన కమిటీ నిర్మాణం జరిగిన తర్వాత అన్నిరాష్ట్రాల అడ్‌హాక్ సంఘాలను పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించారు. అంతేగాని, కొన్ని పత్రికల్లో

మేము-మీరు

వచ్చినట్టు మీ విలేఖరి వ్యాఖ్యానించినట్టు శ్రీ విశ్వనాథం నాయకత్వం చాలదనిగాని, మరొకర్ని ఆయనస్థానంలో నియమించాలని గాని ఉద్దేశించలేదు. కార్యకర్తలు నిరాశ పాడుతున్నారని వ్రాశారు. కార్యకర్తలు నిరాశచెందింది ఆలస్యానికేగాని, కార్యవర్గంలో లేనందుకు కాదు. ఇప్పుడు ప్రకటింపబడిన కమిటీ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే వరకు, ఆతర్వాత సభ్యత్వం ప్రాతిపదికపై సభ్యత్వం ఎన్నికలు జరిగేవరకు కొనసాగుతుందని ప్రకటించారు. జరిగిన సమావేశంలో, ఆంధ్రకు వచ్చిన శ్రీ బాబూజగ్‌జీవన్‌రామ్ ఈ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తర్వాత శ్రీ చంద్రశేఖర్ కూడా అదేవిషయం స్పష్టంచేశారు.

మరొకమాట – శ్రీ గౌతులచ్చన్న బ్రహ్మాండంగా ప్రయత్నాలు చేశారని వ్యాఖ్యానించారు. అందులో వింతమాత్రం ఏమీలేదు. కార్యవర్గ సభ్యులనుగూర్చి వ్రాస్తూ, వుండవలసినపేర్లు చాలావరకు లేవని, అవసరమున్న సభ్యులమాత్రం దండిగా – నూరు

—కొరవ 10వ పేజీలో

ఎన్నాళ్లీ బాధలుపడాలి?

జనవాణి

ఎ సి. నగర్, బాలాజీనగర్, ఆర్‌టీసీ నగర్ వగైరా ప్రాంతాలలో మురికి సీటి కాల్వలు, మరుగు దొడ్డ బాహుళ్యతలను గూర్చి ఎందాయితివారు పట్టించుకోవడమే లేదు. పైగా ఈ ప్రాంతాల్లో పాటీదొడ్డను

వ్యయమేకుగా ఫుటవరదేళ్ళు ఆవలా – కొరవ 10వ పేజీలో

The Nellore Co-operative Spinning Mills Limited, Nellore.

No. L/3284 /77 Dated 23—9—1977

AUCTION NOTICE

The following articles in "as it is and where it is" condition will be sold in public auction by the Mill Manager or his authorised representative in the premises of the mills at Nellore on 7—10—77 at 10-30 a. m.

Description of Article.	Approx. Qty,	Earnest money Deposit.
1. Hoop iron	6 tons	Rs. 100
2. M. S. Scrap	1 ton (1 lot)	25
3. Car. Jeep & Lorry old parts	1 lot	10
4. Old ball bearings	70 nos.	10
5. Empty oil barrels (205 lt,)	16 nos.	50
6. Waste oil with barrel (205 lt)	1 barrel	25
7. Electrical old parts	1 lot	10
8. Old tube lights (4')	500 nos.	10
9. Lorry old tyres	5 nos.	10
10. Jeep old tyres	5 nos.	
11. Car old tyres	3 nos.	
12. Condemned rubber & leather belts	1 lot,	10
13. Old cane baskets (damaged)	1 lot.	5

The intending bidders should pay the sum as shown against each item towards earnest money deposit. The above articles will be available for inspection by the intending bidders between 9-30 a. m and 3-00 p. m. on any working day in the premises of the mills.

The terms and conditions for the sale of the articles can be obtained from the mill's office during the above timings.

M. K. CHOWDARY,
Mill Manager

కండ్లేరు రిజర్వాయరు : ఎం. ఎల్. ఏ.

రాపూరు తాలూకాలో కండ్లేరు రిజర్వాయరు నిర్మాణావశ్యకతనుగూర్చి వ్రాస్తూ (సెప్టెంబరు 9), రాపూరు శాసనసభ్యుడుగా నేను దాన్నిగూర్చి పట్టించుకోవడంలేదని వ్యాఖ్యానించారు. మీకు ఆ రిజర్వాయరు వుట్టుపూర్వోత్తరాలు తెలియక ఆ విధంగా వ్యాఖ్యానించినట్టున్నారు.

1960 లోనే ఆ డ్యామ్ విషయమై సమగ్రమైన సర్వే జరిగింది. అప్పుడు డ్యాం అయకట్టు 6 వేల ఎకరాలుగా నిర్ణయించబడింది. ఆ సర్వేనుబట్టి రాపూరు తాలూకాలో ఆరుఫిస్కాలలో ఐదు ఫిస్కాలకు ఈ డ్యాము వల్ల ఎటువంటి లాభమూ లేకుండా పోతుంది. మీరు ప్రాపర్టీలు ఈ డ్యాం వల్ల రాపూరు తాలూకా సస్యశ్యామలం కాదు. అందువల్ల 1976 లోనే అప్పటి మనగవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా రాపూరు రాగా నేను, శ్రీ డేగా రామగోపాలరెడ్డి వారికి వివరిత్రం యిచ్చాము. అందులో పోనకిల డ్యామునుంది అదనపు సీటిని కాల్వలద్వారా మళ్ళింది, రాపూరు తాలూకాలో చివరినంత పైభాగాన రెండు పిక్‌అప్ రిజర్వాయర్లు నిర్మిస్తే, తాలూకా అంతటికి సీటిసౌకర్యం కల్గుతుందని వివరించాము. దానిమీద 1976 లో ప్రాథమిక సర్వే జరిగింది. ఇటీవలనే ముఖ్యమంత్రిగారు రాపూరు తాలూకా సీటిసౌకర్యాల సాకల్యం కల్గుతుందని వివరించాము. దానిమీద 1976 లో ప్రాథమిక సర్వే జరిగింది. ఇటీవలనే ముఖ్యమంత్రిగారు రాపూరు తాలూకా సీటిసౌకర్యార్థం పోనకిలకు అనుబంధంగా కండ్లేరుపైన రిజర్వాయరు నిర్మించడానికి అనువైన స్థలం సర్వే చేయవలసిందిగా అదేశించారు. ఈ మధ్యజరిగిన ఐడబ్ల్యుటి సమావేశంలో సీటివనరుల వద్దుపైనేను ఉపన్యసించి, దిన్నా పెద్ద సీటివనరుల వివరీతంగా వివరించాను; దానిపై ఒక్కొక్కడికక్కడే కొన్ని సాదించుకొన్నాముకూడా.

నేను గత ఐదన్నరేళ్లనుంచి శాసన సభ్యుడుగా నిస్వార్థంగా, నిర్విరామంగా, క్రమబద్ధంగా, ఎటువంటి లోటుపాటును అవకాశం రాకవ్యకుండా, ప్రజాసేవే పరమార్థమనుకొని నాబాధ్యతలకు నిర్వర్తిస్తున్నారు. పదిమందికి ఉపయోగపడే పనులే శక్తివంచనలేకుండా చేస్తున్నాను కాని, పదవులను ఆశించుకొని పదిరూకలార్జించుకోలేదు. ప్రచారంకోసం కాకుండా, వాటివ్యక్తిధర్మాన్ని నేను నిర్వహిస్తున్నాను; రాపూరు తాలూకాను సర్వతో ముఖంగా అభివృద్ధి చెయ్యడానికి అహర్నిశలూ కృషిచేస్తున్నాను. వ్యవసాయరంగానికి సంబంధించి కొత్తచెరువుల నిర్మాణం సాగుతూంది; విద్యారంగానికి సంబంధించి కాలేజీని నెలకొల్పుకోగల్గాము. మూడు తిల్లాపరిషత్తు రోడ్లను ఆర్. అండ్ బి లో కలిపి, తారురోడ్డు వేయించేట్లు ఏర్పాటు చేసుకొన్నాము. రాపూరు ఆస్పత్రిని 20 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయించుకొన్నాము. 13 గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేయించుకోగల్గాము. అన్నిటికంటే ఎక్కువగా చెప్పుకోదగింది–ఎన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించుకొన్నాము. కరువుకోరల్లో విద్యుచ్ఛక్తి మిగుమంగ్యారంటీ త్రాగినీటిసంబంధమైన సమస్యలు వున్నాయి. ఇవన్నీ సాధించడంలో ఇతరులు ప్రమేయం ఏమీలేదన్నది యథార్థం.

మంచిపనులను విచారించకుండా, నన్ను కేవలం బాధ్యతారహితంగా విమర్శించడం అర్థశూన్యం.

—నువ్వుల వెంకటరత్నంనాయుడు
రాపూరు (శాసనసభ్యుడు)

★

పదవికే గౌరవం కల్గించిన వ్యక్తి ఏ. సి.!

వర్ధంతి సభలో నివాళులు-

ముఖ్యమంత్రిమీద మంత్రి భాట్టం విసుర్లు!

'ఏ. సి. సంపూజన' అని ఏ రాజకీయ ర్యారాన్నయితే అంటున్నారో, దానికి పూజార్లు మారిపోయారు. మునుపిట్లాంటి ఆర్భాట ఆట్టహాస ఆడంబర కార్యక్రమాలు యూసకప్లా హరిశ్చంద్రారెడ్డికి కరతలామలకంగా, ఆయన కాలాలో ప్రతం దేవి. అప్పుడు 'కారాబలం' కాస్త కారుమారై పట్టింది; ఆయన తెరమరుగై, మంత్రి పుత్రులు, శిష్యప్రశిష్యగణం సమష్టిగా సారధ్యం వహించారు. ఐతే పూజార్లు మారినా పూలంగిసేవ మాత్రం పలావుగా సాగిపోయింది. మునుపటికంటే మరింత ఆర్భాటంగా, ఆకర్షణీయంగా, వేడుకగా, కోలాహలంగా, ధగధ్ధగాయమానంగా జరిగిందన్నా అతిశయోక్తి కాదు. ఏ.సి. బొమ్మ కూడలి అంతా జనుకేస్తిరాలని జనసందోహంతో కిటకిటలాడ్డమేగాక, ఎటుజూచినా వింతవింత విద్యుద్దీపకాంతులు నేత్రపర్వం చేశాయి. సరే ఇక- మేళతాళాలు, ఊరేగింపులు, ఉత్సవాలు, బుట్టబొమ్మలు వగైరా కోలాహలం పేటపేటనుంచీ యధావిధిగా జరిగిపోయిందనుకోండి. ఉదయం నుంచి జరిగిన అన్నదానంలో దాదాపు 30 వేలమంది ఆకలితీర్చుకొన్నారని అంటారు. ఆనం వెంకటరెడ్డి, సంజీవరెడ్డి జాయింటుగా అన్నదానం పర్యవేక్షించారట! అసలు ఈ కార్యక్రమం అంతా వలికెడువాడు వెంకటరెడ్డి, పలికించెడివాడు సంజీవరెడ్డి అన్నట్లుగా వుంది.

పరసను శ్రీ పన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి స్వాగతిస్తూ, ఏ. సి. ని పటేల్‌తో పోల్చారు. డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షించారు. వేదిక మీద మంత్రులు భాట్టం శ్రీరామమూర్తి, ఆనం వెంకటరెడ్డిగార్ల సరసన ఎం. పి. కామాక్షయ్య, ఎమ్మెల్యేలు చెంచురామయ్య, శ్రీహరినాయుడు గారలు ఆసీనులవడం మాత్రం అయ్యారుగానీ, అచ్చం కానసభలో మాదిర్నే ఇక్కడకూడా నోరు తెరిస్తే ఒట్టు! ఒక్క నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు, తర్వాత మరుపూరు కోదండరామరెడ్డిగారు మాత్రం ఉపన్యసించారు. శ్రీనివాసులురెడ్డికి ఎందుకు అవ



కాశమిచ్చారు?-అంటే, -గిరీశంఅన్నట్టు- అది 'పొలిటిక్స్ డెవ్వేయ్!'

ఏ.సి. ప్రజల విశ్వాసాన్ని అపారంగా చూరగొన్నాడు గనుకనే 24 పదవులు అధిష్ఠించగల్గాడని, పదవిలేకన్నా నాయకుడు కాగల్గాడని శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

మరుపూరువారు ఎ. సి. నాయకత్వాన్ని చక్కగా విశ్లేషించారు: నెల్లూరుజిల్లాలో బ్రాహ్మణేతరులలో ఉత్సాహం, ఉత్తేజం కల్పించిన నాయకత్వం ఆయనది; వారి విద్యావిధానంలో మార్పుతెచ్చి, ఆత్మగౌరవంతో జీవించేట్టు, తలెత్తుక తిరిగేట్టుచేసిన నాయకుడు ఎ. సి.; హైదరాబాదులో వెంకట్రామరెడ్డి బ్రాహ్మణేతరులకు ఎంత మేలు చేశాడో, ఇక్కడ ఎ. సి. అంత ఉపకారంచేసి, జిల్లా సాంఘిక చరిత్ర కొత్తమలుపు తెచ్చాడు; తన కీర్తిసౌధానికి ఆస్తికారం నెలకొల్పుకున్నాడు- అన్నారాయన. ఈ పరిశీలన బాగుంది. ఈ కోణం నుంచి ఏ. సి. రాజకీయ జీవితం, జిల్లా రాజకీయ సాంఘిక చరిత్రలను ఏ రాజకీయశాస్త్ర విద్యార్థి అయినా పరిశీలిస్తే బాగుంటుంది.

తర్వాత మంత్రి భాట్టం శ్రీరామమూర్తి- ఏ. సి. అడుగుడిని ఆడుగువేస్తే ఒక వీరసేనాని కదం త్రొక్కుతుండేవి అంటూ ఆయన వ్యక్తిత్వాన్ని, విగ్రహాన్ని వర్ణిస్తూ; పదవి ఆయనకు గౌరవం కల్గించలేదని, పదవికే ఆయన గౌరవం కల్గించాడనిఅంటూ; అవసరమైనపుడు, న్యాయం ధర్మం అనుకొన్నప్పుడు తలవంచుకొని వెళ్లకూడదని పదవులనైనా త్యాగం చెయ్యాలని అన్నాడు. అంతేకాదు, ఇంకా బాహాటంగా- ముఖ్యమంత్రిమీద విసుర్లు విసిరాడు: "పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ప్రజాస్వామిక విధానాన్ని అనుసరించాల్సిగానీ ఏకవ్యక్తి గొప్పతనంవల్లా అవి నిర్వహింపబడ కూడదు. అందరూ కలిసినదపాలి. ప్రజలందరూ సమైక్యంగా నిలబడితే, అదంతా తమగొప్ప అని ఎవరూ అనుకో గూడదు. మొన్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెసుకు 41 స్థానాలా గెలిపించారు.

—కొరవ 9 వ పేజీలో

సోమశిల -

ఇది ప్రజల ప్రాజెక్టు- దీని సమగ్రతకు అందరూ కృషిచెయ్యాలి!

ఎట్టకేలకు సోమశిల ప్రాజెక్టు మంజూరు అయింది. ప్రారంభంలో ఇది ప్రస్తుత నెల్లూరు సిటిని గ్యారంటీయిచ్చే ప్రాజెక్టుగా రూపొందించినపుడు మెట్టతాలూకాల ప్రజలలో ఆందోళన తిరుగా ప్రారంభమైంది. అన్నిపక్షాల సభఒకటి మరలా నెల్లూరులో జరిగింది. చిన్న నీటి వనరులమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డికూడా ఆసభలో పాల్గొని, సోమశిల మెట్టతాలూకాల ప్రయోజనకారిగా వుండాలని వక్కాణించారు. ఆతర్వాత అది సమగ్ర ప్రాజెక్టుగా వుండబోతుందని అందరంఆశించాం. ఇంతలో ఎమర్జెన్సీలో సోమశిల నిర్మాణం ప్రారంభించబడింది. ప్రాజెక్టుపని ఎంతవరకు జరుగుతుందో, దానిప్రయోజనమెంతో ఇతరులకు తెలియకపోయినా, అధికార పార్టీవారికైనా తెలిసి వుండాలి.

ఆత్మకూరు తాలూకాలో రిజర్వాయరు నిర్మాణమవుతూ, అచ్చటనుండే ఉత్తర దక్షిణ కాల్వలు ప్రారంభమవుతూకూడా, పెన్నానది ఉత్తర దక్షిణ మెట్టప్రాంతాలకు ఇది అంత ప్రయోజనాన్నివ్వదని బయటపడేటప్పటికి రైతాంగం దిగ్భ్రమచెందింది. ఇది వెనుకబడిన ప్రాంతాలని ప్రభుత్వం ఎప్పుడో గుర్తించింది. ఈ వ్యాసం వ్రాస్తున్న సమయానికి ఈ ప్రాంతంలో వర్షంగాని, చెరువులకు నీరుగాని, వ్యవసాయపు పనులు సాగడంగాని లేదంటే, ఈ తాలూకాలు ఎంత దౌర్భాగ్య స్థితిలో వున్నాయో అర్థమవుతుంది.

1976 ఆగస్టులో నేను పెరోల్‌మీద విడుదలై నెల్లూరులో వున్నప్పుడు సోమశిల నిర్మాణం తమకు నిష్ప్రయోజనంగా జరుగుతున్నదని అనేకమంది చెప్పారు. దానిమీదట నేను అధికారులతో చర్చించినప్పుడు అసలు కథ తెలియవచ్చింది.

శ్రీ జి. సి. కొండయ్య

ఆత్మకూరు తాలూకాకు నామకార్థం నీరు ఇస్తూ, అసలు పీడిత ప్రాంతాలకు నీరు లేకుండాచేసి, చిన్న తూములు చిన్న కాల్వతో ముగిస్తున్నారని, తుదకు ఆత్మకూరుకు కూడా సోమశిల నీటి అదృష్టం లేదని వెల్లడైంది. దీనిమీద ఎమర్జెన్సీలో నేను ముఖ్యమంత్రిని కలుసుకొని జరుగుతున్న అన్యాయాన్ని గూర్చి వారికి వివరించాను. ఆయన ఆశ్చర్యం ప్రకటించి, అట్లా జరగదని చెప్పారు. అర్జీ ఇస్తే విచారించి న్యాయం కలుగజేస్తానని ఆయన హామీ యిచ్చారు. నేను అర్జీ ఇచ్చాను. ఆ అర్జీ క్రిందికి వచ్చి, అధికారుల పరిశీలనలో వున్నప్పుడు ఇందులో రాజకీయాలను చొప్పించుటకు కొందరు ప్రయత్నించారని విన్నాను. అంతేకాదు, నాకు వాస్తవ పరిస్థితులు చెప్పినాడని ఒక ఇంజనీరును

—కొరవ 9 వ పేజీలో

'పిచ్చిపాట' తో ఎలక్షన్ ప్రచారం!

'పిచ్చివాని పాటలు' అనే శీర్షికతో 26-11-1982 సంచికలో నెల్లూరు వెంకట్రామానాయుడుగారు రాసిన ఈ ఆసక్తికరమైన సంఘటన వినండి:

"ఒకరాత్రి వెంకటగిరిలో నేను పడుకొనియుండగా వేకువజామున పాటలు పాడుకుంటూ నగళ్ళకు దక్షిణదిక్కుగా ఒకపిచ్చివాడు పోతున్నాడు. అది చలికాలము. అతని ఒంటిమీద బట్ట లేదు. కౌపీనమాత్రుడుగా వున్నాడు. ఆ గుడ్డి వెన్నెల్లో అతన్ని దూరంగా వెంబడించి, అతడు పాడుతున్న పాటలు కొన్నివ్రాసు కొంటూపోయాను. అతడు నన్ను జూడ లేదు. అతనికిపిచ్చో, జ్ఞానపిచ్చోతెలియదు. పాటల్లో సందర్భశుద్ధి నాకేమీ గోచరించలేదు. అయినా స్థూలకంగా గుట్టు పట్టు తెలిసిన వేదాంతులకు అర్థమౌతుందేమోనని వ్రాస్తున్నాను. అతనన్నాడుగదా "ఈ పాటలు బ్రహ్మంగారు వ్రాశారు. అద్వైతమార్గం తెలిసినవారికి ఇవి అర్థం కావా? వినండి" అంటూ ఈ పాటతో ప్రారంభించాడు. ఈ పాటల్లో అంతరార్థమేమైనా ఉంటే, దయచేసి గ్రహించిన విజ్ఞులు వ్రాస్తే, నేను అనాడువిన్న పాటలన్నీ ఒక్కొక్కటే వెలువరిస్తా.

"పేటపక్షుని పెంచారా-ఇది
ఎంత ద్రోహపు పులుగురా!
వేటగాడు యేమరిస్తే
కాటికంపేను నిజమురా!
ద్రోహమెంత మానరా, నీ
జ్ఞానగులన్నియు తొలగురా
తొల్రిమొల్రి వెంగళప్ప
వెర్రిదేహాంతమురా!"

అక్కడితో ఆపాట ముగుస్తుంది. మరువారం సంచికలో ఒకసవరణనిస్తూ-"పేటపక్షుని పెంచారా-అనుపదము మొదలు చివరవరకు తీసివేసి చదువుకొనవలెను" అన్నాడు సంపాదకుడు. ఇందులో ఏమి తీసివెయ్యాలో, ఎందుకు తీసివెయ్యాలో అర్థంకావడం లేదు. పోతే, 26-11-32 సంచికలో మొదటిపేజీలోకూడా ఒక పాట ప్రచురించారు. దాన్నికూడా ఈ 'పిచ్చివాడి పాటల'క్రింద చదువుకోవాలని సవరణ. 'అన్నమైతేనేమిరా-మరిసున్నమైతేనేమిరా' శైలిలో సాగిన ఆ పాట ఇది:

"మంగలైతేనేమిరా-మరి
మాదిగైతేనేమిరా!
మాటలాడ గలిగియుంటె
మంగలే హెచ్చునురా ॥మం॥
కడుపుసంగతి వదలరా- నీ
యూరుపులతో పనియేమిరా!
మరికదున్నే రైతుకడుపును
మాడ్చకుంటే చాలురా ॥మ॥
పెదలైతేనేమిరా- మరి

—కొరవ 9 వ పేజీలో

'జమీన్‌రైతు' తొలిసంపుటాలలో

ది నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్
లిమిటెడ్, నెల్లూరు
No. A/447/77 Dated 22-9-77

లారీ వేలము ప్రకటన

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, నెల్లూరు మిల్ మేనేజరువారిచేగాని, వారి అనుమతిపొందిన మిల్లు అధికారిచేగాని మిల్లు లారి ఏ. పి. యు. 6680 టాటా 1210డి నెం. 1972 మోడల్ 30.2 హెచ్ పి. వున్నది వున్నట్లుగా 10-10-1977 తేది ఉదయం 11 గంటలకు మిల్లు ఆవరణములో వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు రూ. 4000 లు (నాలుగువేల రూపాయలు) ధరావత్తు సొమ్ముగా పాటపాడుటకు ముందుగా నగదురూపములో మిల్లు కార్యాలయములో చెల్లించవలెను.

మిల్లు కార్యాలయము పనిచేయురోజులలో ఉదయం 8 గంటలనుండి 10 గంటలవరకు లారిని తనిఖీచేసుకొనవచ్చును. సదరురోజులలో ఉదయం 9-30 గంటలనుండి సాయంకాలం 5-30 గంటలలోగా వేలముయొక్క షరతులు పొందవచ్చును.

ఎం. కె. చౌదరి,
మిల్ మేనేజరు.
ఫోను: 588, గ్రామ్సు: నెల్కోస్పిన్.

ఏజంట్లు కావలెను

వారి స్వస్థలంలో మా ఏజంట్లుగా పనిచేయుటకు స్త్రీ. పురుషులు కావలెను జీతము : రూ. 300 కమిషన్ మరియు టి. ఎ. అదనము

విద్యార్హతలు : కనీసం మెట్రిక్ లేదా హైయ్యర్ సెకండరీ.

వయస్సు : 18 నుండి 40 సంవత్సరముల లోపు.

అప్లికేషను ఫారాలు హిందీ లేక ఇంగ్లీషులో రిజిస్టరు పోస్టులో ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.

గ్వాలియర్ టెక్స్‌టైల్స్

38, బి. మజ్లిస్ పార్కు
ఢిల్లీ - 110033.

నెల్లూరు జిల్లా విశేషాలు

మద్రాసు గవర్నరు

మద్రాసు గవర్నరు శ్రీ ప్రభుదాస్ పట్వారీ 11 తేదీ వస్తున్నారు. ఆరోజున బి. బి. హాస్పిటల్ రజతోత్సవ సభలోనూ, ప్రగతి సమాజం అనే కొత్తసంస్థ ప్రారంభోత్సవ సభలోనూ, జయప్రకాశ్ నారాయణ్ విగ్రహావిష్కరణ సభలోనూ పాల్గొంటారు.

జె. పి. ఉత్సవాలు 21 తేదీ దాకా జరుగుతాయని, రైల్వే మంత్రి శ్రీ మధు దండవతేకూడా పాల్గొంటారని కన్వీనరు శ్రీ పెంచలపాటి వెంకటరామిరెడ్డి తెలియజేస్తున్నారు.

పాలు ఏర్పాటయినా సీట్లు తగ్గిపోయాయి. పశ్చిమరాజకీయ పరిస్థితి క్లిష్టగానే వుంది.

స్వాహా తదనంతరం

నెల్లూరు ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్ డ్రాఫ్టుల సొమ్ము స్వాహాకు సంబంధించి 23 తేదీ పోలీసు రిపోర్టు చేయబడిందని, స్వాహా కాంట్రాక్టరు సూపర్‌వైజర్ ఎం. ఆదెయ్య పరారీలోవున్నాడని తెలుస్తున్నది.

సెలవులో వుండిన సెక్రెటరీ శ్రీ సుందరేశం, అసిస్టెంటు సెక్రెటరీ కె. ఎ. లక్ష్మణరావు, కైషియరు సుధాకర్ డార్లింగు కొంత కాలం పనిచేస్తున్నారు. ట్రైయినింగులో వుండిన అసిస్టెంటు అకౌంటెంటు కృష్ణజా 26 తేదీ డ్యూటీలో చేరగా, 27 తేది సస్పెండు చేయబడ్డారు. మాగుంట శ్రీనివాసులరెడ్డి వద్ద షేర్ క్యాపిటల్‌గా రూ 8200 లు ఆదెయ్య తీసి సమాలుచేసి, బ్యాంకికి జమకట్టని దార్లింగు కృష్ణజా సస్పెండు చేయబడినట్టుంది.

ఈ స్వాహా విషయంలో ఒక్క ఆదెయ్యకు తప్ప, ఇతరులెవ్వరికీ సంబంధం వున్నట్టు కనబడ లేదు. సెక్రెటరీ సుందరేశం 10-8-77 తేదీ సెలవులో పోయారు. ఆదెయ్య చెక్కు క్యాష్ చేసు ఇచ్చిన బాబును మార్చేసి, సెక్రెటరీ సంతకం ఫోర్జరీ చేసి వేరొక బాబు యిచ్చి తిరుపతి కంపెనీ తీసుకోవలసిన డ్రాఫ్టును గుడివాడ కంపెనీకి తీసుకున్నారని, స్టేట్ బ్యాంకిలో ఆదెయ్య కాలుకు ఎల్. ఎ. బి. లో వున్న సభ్యులకు సంబంధమే లేదని, డ్రాఫ్టు తీసుకున్న స్టేట్ బ్యాంకిలో ఆదెయ్య సంతకం వున్నట్టు తెలుస్తున్నది. అంటే రూ 47,000ల డ్రాఫ్టుకు సంబంధించి ఆదెయ్య బాధ్యత, నేరం స్పష్టంగా రుజువవుతుందన్నమాట.

ఈ డ్రాఫ్టుకు సంబంధించి మరొక తమాషా రహస్యం ఒకటుంది: శ్రీనివాసులరెడ్డి తన స్వంత తమ్ముని చెల్లింది ముందుగా తిరుపతి కంపెనీనుండి డ్రాఫ్టు తెచ్చుకున్నారు. లోగా, చెట్టుగా చెల్లించవలెనంటే, ఆ కంపెనీ పేరుతో డ్రాఫ్టు పంపితే, వారి వద్దనుండి శ్రీనివాసులరెడ్డి క్యాష్ తెచ్చుకోవాలి. ఆ సంగతి ఆదెయ్యకు తెలుసు. అందుకే దగాచేసినా అది తన మధ్య శ్రీనివాసులరెడ్డి మధ్య వుండిపోతుందని, దానితో సర్దుకుపోతుందని అభిప్రాయపడ్డాడు. ఈ విధంగా రిగ బడ్డాడు! షేర్ క్యాపిటల్ చెల్లించిన సందర్భంలో శ్రీనివాసులరెడ్డి కాస్త శ్రద్ధ వహించి వుంటే, ఈ స్వాహాకు ఆస్కారమే వుండేదికాదు గదా!

రూ. 23,000 ల డ్రాఫ్టు నెల్లూరు కంపెనీకి పంపమని శ్రీనివాసులరెడ్డి వ్రాసియిచ్చివున్నాడు కాబట్టి, ఆడబ్బు ఎవరుతిన్నా బ్యాంకికి సంబంధం వుండదు. అది శ్రీనివాసులరెడ్డి-ఆ కంపెనీ-ఆదెయ్య మధ్య వ్యవహారమవుతుంది.

నెల్లూరు ఎల్. ఎం. బి, ఎంతో ప్రతిష్ఠతో పనిచేస్తున్నది. అటువంటిదానికి ఈ కళంకం రావడం దురదృష్టకరమే!

అనావృష్టి పరిస్థితి కొనసాగుతూంది!

ఉత్తరపోయి హస్త కార్తె ప్రవేశించినా వానలుకురవలేదు. కాని దినకు లేదు. ఉత్తరకార్తెలో జిల్లాలోని ఉత్తర భాగాన వర్షాలు మొదలు రెండువదన్నవరకు వర్షం కురిసిందికాని, నెల్లూరే ఇంకా మేఘం ఎండలో మండిపోతున్నది. సెప్టెంబరు 27 తేదీవరకు వివిధ తాలూకాకేంద్రాలలో వర్షపాతం వివరం—

కావలి	47.5 మి. మీ.	
ఉదయగిరి	44.6	,,
గూడూరు	42.2	,,
రాపూరు	28 6	,,
కోవూరు	25.6	,,
ఆత్మకూరు	19.0	,,
వెంకటగిరి	14.4	,,
సూళ్ళూరుపేట	12.4	,,
నెల్లూరు	6.4	,,

కావలి, ఉదయగిరి, గూడూరు తాలూకాలలో షుమారు రెండువదన్ను; రాపూరు, కోవూరు ఒకవదును; ఆత్మకూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేటలలో అరవదునువర్షం కురిసింది. పాపం చేసుకున్నది ఒక్క నెల్లూరే!

గతవారంలో ఏటికి కొద్దిగా నీళ్ళు వచ్చాయి; కాలువకు సిద్ధంగావున్న పైరుకు ప్రాణంపోసాయి. గురువారం (29 తేదీ)

విద్యానగర్ కాలేజిల అభివృద్ధి —విరాళాలకు విజ్ఞప్తి

విద్యానగర్ కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ బాలకృష్ణారెడ్డి, వ్యవహర్త శ్రీ జనార్దనరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ డి. బాలకృష్ణారెడ్డిగారలు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు—

వాకాడు విద్యాసంస్థలకు ఒక తలమానికంగా, ప్రప్రథమంగా గ్రామీణ ప్రాంతములో ఒక కళాశాలను స్థాపించాలనే పట్టుదలతో 1965 లో కాలేజి ప్రారంభించడము జరిగింది. ఆ ప్రాంతమే ఈనాడు "విద్యానగర్" గా విరాజిల్లుతున్నది. గత పండ్రెండు సంవత్సరాల అనుభవంతో, గ్రామీణ ప్రాంతములో కళాశాల విజయవంత మవుతున్నదని నిరూపితమైంది. ఇంటర్, బి. ఏ., బి యస్‌సి, మరియు బి. కాం., కోర్సులతో దినదిన ప్రవర్ధమానమవుతున్నది. అయితే దీనిని యింకా అభివృద్ధి పర్చవలసిన అవసరమెంతైనా వున్నదని గమనించాము. అదృష్టంగా ఈ సంవత్సరము, ప్రభుత్వమువారు బి ఇడి. డిగ్రీ కోర్సును ప్రారంభించుటకు అనుమతిచ్చారు. ఇలా ఇంకెన్నో గ్రామ వాతావరణానికి అవసరమైన కోర్సులు ప్రారంభించాలని మా కోరిక. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయాని కై సంఘసేవాపరాయణులను, విద్యాభిమానులను, శ్రేయోభిలాషులను, ఈ ప్రాంతీయులను, పాత విద్యార్థులను అర్థించవలసి వస్తున్నది. మీ విరాళము ఎంతదైనాసరే ప్రిన్సిపాలుగారికి నేరుగాగాని, విద్యానగర్ స్టేటుబ్యాంకు కళాశాల అకౌంటుకుగాని అనుకట్టవచ్చు. ఈ కళాశాల అభివృద్ధికి, మీ హృదయపూర్వక సహకారాన్ని అందించవలసినదిగ విజ్ఞప్తి చేస్తున్నాము. మున్నెన్నడు ఈ కళాశాల విరాళాలకు చేయిచాలింది లేదనిగూడ మీరు గమనించగలరని ఆశిస్తాము

కొని, డి. డి. తీసుకున్నది ఆరోజే. ఆజాబార్టి సెక్రెటరీ కె. ఎ. లక్ష్మణరావుకు ఆ డి. డి. సంగతి తెలియదు; ఆ విషయం ఆఫీసులో అతనికెవ్వరూ చెప్పలేదు; నెల రోజుల తర్వాత శ్రీనివాసులరెడ్డివచ్చి అడిగే వరకు అతనికితెలియదట. ఆ కైషియరుకు, ఇతరులకు ఏమి సంబంధముంటుంది? అయితే బ్యాంకిలో జరిగిన ఒక పొరపాటేమిటంటే, డి. డి. తెప్పించుకొని, బ్యాంకి ద్వారా తిరుపతి కంపెనీకి పంపివుంటే, ఈ మోసానికి ఆస్కారముండేదికాదు. డ్రాఫ్టరుణాల సర్వాధికారిగా ఆదెయ్య వ్యవహరిస్తుండినాడు కాబట్టి, ఆ నమ్మకంతో కళ్ళు మూసుకొని ఆయనమీద వదిలేసినారో ఏమో తెలియదు.

ఆదెయ్య స్టేట్‌బ్యాంకికి, ఎల్. ఎం బి

ఉదయగిరి హత్య

పేర్లుతప్ప, గతవారంకంటే కొత్తసంగతులేమీ తెలియడంలేదు. కల్లూరు రామరెడ్డి సుజాతా హోటల్ అనేచిన్న హోటల్ నడుపుతున్నాడు. 12 తేదీ సాయంత్రం 4 గంటలప్పుడు, అతను ఇంట్లోలేని సమయంలో, హోటల్ ఎదురుగావుండే సొడాషాపు యజమాని షేక్ ఫరీద్ సాహెబు (47) హోటల్‌లోకి వచ్చి రామరెడ్డి భార్య ఓబులమ్మను (20) బలాత్కరించబోయాడు; ఆమె ప్రతిఘటించింది; పొట్టమీద ఒక్కతన్ను తన్నాడు; ఆమె స్పృహతప్పి పడిపోయింది; ఆమె మృతదేహాన్ని హోటల్ భోజనాలగదిలోవేసి, కిరోసిన్‌పోసి తగులబెట్టాడు ఇదటకథ.

ఇంత ఘోరంగా, దారుణంగా, పట్టపగలు పాయితనంగా హత్యజరిగితే, పోలీస్ ఏమిచేసింది? ఇట్లా అయితే ప్రజల ప్రాణాలకు రక్షణ ఏముంది?

భార్య హత్య-భర్త ఆత్మహత్య!

నెల్లూరు సమీపం కాకుపల్లికి చెందిన హరిజనుడు గున్నం గోపాలయ్య (40) 23 తేదీ రాత్రి తన భార్య వెంకమ్మను హత్యచేసి కాల్వలో పారేసి, వెంటనే తాను ఎండ్రిన్ త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆమె శవం మూడురోజుల తర్వాతబయటపడింది.

మనస్పర్థలతో భార్యాభర్తలు మూడు నెలలుగా వేరువేరుగా వుంటున్నారట; ఆ రోజు కలసుకొని నెల్లూరుకువచ్చి జల్సాగా స్వామినిచూచి పోయారట. అర్ధరాత్రి ఇద్దరు ఆమె అమ్మగారిఊరు వాకిలివీధిపాడుకు నడచిపోవడం చూచారు. మరురోజు అతని శవం, మూడవరోజు ఆమె మృతదేహం దొరికాయి! వారికి ఒక కొడుకున్నాడట.

వరకవిపూడిలో వాసిలి చాకలిహత్య!

ఆత్మకూరు తాలూకా వాసిలికి చెందిన చాకలి కులస్తుడు, అవివాహితుడు గొర్ల పల్లి అంకయ్య శవం, నెల్లూరు తాలూకా వరకవిపూడికి దగ్గరమైలు పడమరగా పూడ్చిపెట్టబడి పైకి కనపడుతుండగా 28 తేది కనుగొనబడింది. దెబ్బలతో చంపోయినట్లు పోస్టుమార్టెమ్ రిపోర్టు.

అతని హత్యకు కారణమేమిటి? స్త్రీ సంబంధమా, మరేదైనానా అనేది ఇంకా తెలలేదు. డి. ఎస్. పి. రంగప్పగారుకూడా స్వయంగా దర్యాప్తు జరుపుతున్నారు. అంకయ్య ఇదివరకు దొంగతనం కేసులో జైలుకు పోయినవాడంటున్నారు.



గూడూరు వకీలు తి. వి. రమణయ్య కుమారుడు ప్రసాదరావు; మద్రాసు-ఎ. రామస్వామినాయుడు కుమార్తె ధనలక్ష్మి. వీరివివాహం 15 తేది నెల్లూరులో జరిగింది.

మెక్లిన్స్ : క్యారెమ్స్

మెక్లిన్స్‌క్లబ్ వాళ్ళు 17 తేదినుంచి 20 దాకా ఏర్పాటుచేసిన ఆలిండియా క్యారెమ్స్ టోర్నమెంట్స్ జరిపారు. 'ఆలిండియా' అన్నది నామకార్థంకాకుండా, జాతీయస్థాయిగల్గిన ఆటగాళ్ళు చాలామంది దూరప్రాంతాలనుంచివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. దాదాపు ప్రతి ఆటా పట్టుగా, పట్టుదలగా, నువ్వా నేనా అన్నట్టుగా జరిగింది. ముఖ్యంగా సింగిల్స్ ఫైనల్స్ చూడదగ్గవిగా జరిగింది.

డబుల్స్‌లో మద్రాసు పల్లవన్ ట్రాన్స్‌పోర్టు ప్రేయేషన్‌కు చెందిన బి. లాజర్, ఎస్. శ్రీనివాసులు గెల్చారు. వారు మద్రాసు-ప్రెసిడెన్సీ కాస్మోపాలిటన్ క్లబ్‌కు చెందిన టి యస్ శివలింగం, ఎం. షీఫీక్ జట్టును 29-13, 27-29, 29-17 స్కోరుతో ఓడించారు.

సింగిల్స్‌లో గుంటూరు- పి రమణ విజేత; మద్రాసు. ఎం డి. షఫీక్‌ను ఓడించారు. స్కోరు 29-27, 20-29, 29-14

సింగిల్స్ విన్నరుకు రు 500 లు, రన్నరుకు రు 300లు; డబుల్స్‌విన్నర్సుకు రు 600 లు, రన్నర్సుకు రు 400 లు; పి. రమణకు రు 116 లు ప్రత్యేక బహుమతి యిచ్చారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు పుట్టి 18 రూ.	1150-00
2508	925-00
దొంగసంబర్లు	880-00

త్వరలో హైదరాబాద్ కేంద్రంనుండి టి. వి. ప్రసారాలు

ఆంధ్రలో నెల్లూరు జిల్లాలోని నెల్లూరు, గూడూరు, సూళ్ళూరుపేట తాలూకాలవారికి మాత్రము హైదరాబాదు, మద్రాసు రెండు కేంద్రముల నుండి టి. వి. ప్రసారాలు పొందు అదృష్టము.

కాన త్వరపడి.

జనతా ఎంటర్ ప్రైజెస్

వారు నిర్వహించు టెలివిజన్ మరియు మోటారు సైకిల్ సంయుక్త స్కీములో చేరి ఈ క్రింది వస్తువులను పొందండి.

(టెలివిజన్, మోటారు సైకిల్, స్కూటర్, రెఫ్రిజిరేటర్, టైపురైటర్, మొపెడ్)

నెలకు రూ. 100 లు లేక రూ. 50 లు

ఇప్పటివరకు మా సంస్థ నెలకు రూ 5,000 చొప్పున 8 నెలలకు రూ 40,000 ప్రైజులు; నెలకు రూ. 30,000 చొప్పున 8 నెలలకు రూ. 2,40,000 అప్పులు (1 రూపాయ వడ్డీతో రూ. 5000 లేక రూ. 2500 లు చొప్పున 59 మందికి) ఇచ్చుట జరిగినది.

గమనిక : క్రొత్తగా చేరు సభ్యులు వారు చేరిననెలనుండి నెలకు రూ. 100 లేక రూ. 50 లు చెల్లించవలయును. క్రొత్త సభ్యులకు ముందు జరిగిన "డ్రా" లకు సంబంధముండదు. క్రొత్తగా చేరువారికి వారు చేరిన నెలనుండి, వారి స్కీము ప్రారంభమగును.

—పూర్తి వివరములకు—

జనతా ఎంటర్ ప్రైజస్

తె. వి. ఆర్. బిల్డింగ్స్,

రూమ్ నెం. 12, ట్రంకురోడ్డు - నెల్లూరు

మీ ఇంటికి వినూత్నశోభ!

టెలిరాడ్

టెలివిజన్లు



బాబు ఎలక్ట్రానిక్స్

కావువీధి - నెల్లూరు

ఫోన్: 1212

CAR for SALE

Standard Super 10 Car
in good condition

Owner driven
Present seller is
second owner.

—Please Contact—

Telephone . 1531

NELLORE

కావలెను

రూ. 8 లక్షల 57 వేల రూపాయల
విలువ, 48588 స్రయల గల

జనతా గ్రూప్‌లో

వర్ణులను చేర్చుటకు

ఉత్సాహము, దురకునముగల
యువతీ, యువకులు

యల్. ఐ. సి. ఏజంట్లు కావలెను.

—వివరములకు—

T. S. MANI

పాండ్ అండ్ లైట్ కంపెని

16/99 అత్తికోట అగ్రహారం
నెల్లూరు.

మిద్దెయిల్లు అమ్మబడును

కోవూరు సుందరమహల్ ఎదురుగా వున్న రెండతస్తుల మేడ అమ్మబడును. నెలకు సుమారు రూ 170 లు బాడుగలు వస్తుంది. వివరాలకు— సుందరమహల్ ఎదురుగవున్న గోపిరెడ్డి చిన్నారెడ్డి గారిని కలిసికొనండి.

ఇట్లు,
మహ్మద్ జఫరుల్లా

జిల్లావార్తలు

పినాకిని ఎక్స్‌ప్రెస్సు- తమిళనాడు ఎక్స్‌ప్రెస్సు

గూడూరునుండి విజయవాడ దాకా 'పినాకిని ఎక్స్‌ప్రెస్' నడపాలని రైల్వే మంత్రి శ్రీ మధుదండావతేను ఎం. పి. శ్రీ ఎం. జనార్దనరెడ్డి కోరారు. ఇప్పుడు హైదరాబాదుకు ఎక్స్‌ప్రెస్సు ఒక్కటే కావడంవల్ల ప్రయాణికులకు యిబ్బందిగా వుంది. పినాకిని ఎక్స్‌ప్రెస్సును విజయవాడలో కృష్ణా ఎక్స్‌ప్రెస్సుకు అందిస్తే హైదరాబాదు ప్రయాణం సులువు అవుతుంది- అని జనార్దనరెడ్డి సూచన.

మరొక అభ్యర్థన- తమిళనాడు ఎక్స్‌ప్రెస్సును గూడూరులో ఆపి చనుచు. తమిళనాడు ఎక్స్‌ప్రెస్సు ఇప్పుడు ఆంధ్ర అంతటికీ ఒక్క విజయవాడలోనే ఆగుతుంది గూడూరులోకూడా స్టాపింగ్ పెడితే రాయలసీమ, నెల్లూరుజిల్లా ప్రయాణికులకే గాక, తిరుపతి యాత్రికులకుకూడా సౌకర్యంగా వుంటుందని జనార్దనరెడ్డి చెప్పారట. రైల్వేమంత్రి ఈ రెండు సూచనలను పరిశీలిస్తామన్నారట.

పోతే-జనార్దనరెడ్డి తెలియచేసిన మరి కొన్ని శుభవార్తలు: మోమిడికి అక్టోబరులో టెలిఫోను సౌకర్యం ఏర్పాటుచేస్తామని జనరల్ మేనేజరు శ్రీ కామేశ్వరరావు తెలియజేశారట. కోట-నెల్లూరు, గూడూరు- హైదరాబాదు డైరెక్టు డైలింగ్ ఈ సంవత్సరం ఆఖరుకు ఏర్పాటు చేస్తామన్నారట.

అజాత శత్రువు దేవతా చెంచుసుబ్బయ్యశెట్టి

ఆగస్టు ఒకటో తేది దివంగతుడైన నాయుడుపేట ప్రముఖుడు దేవతా చెంచుసుబ్బయ్యశెట్టి సంస్మరణసభ 23 తేది జరిగింది నాయుడుపేటలో అటువంటిసభ ఇదివరకు జరగలేదు, అంతమంది జనంరాలేదు. చెంచుసుబ్బయ్యశెట్టి పొరుల గౌరవాభిమానాలను ఎంతగా చూరగొన్నాడో ఈ సభ చాటింది.

సభకు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి గారు అధ్యక్షతవహిస్తూ, రాజకీయంగా శాశ్వతంగా ప్రత్యర్థులమైనా, వ్యక్తిగతంగా చెంచుసుబ్బయ్యశెట్టి ఎంతో ప్రేమించేవాడని, ఎప్పుడూ చిరునవ్వుతో చిద్విలాసంగా వుండేవాడని, ఎప్పుడు తన వద్దకు వచ్చినా వట్టి గిండ్లు కాకుండా అకరైనపరిమళపుష్పాలు తీసుకువచ్చేవాడని చెప్తూ, ఆయన మరణంతో నాయుడుపేట ఒక మంచి వ్యక్తిని, కానొక మంచి మిత్రుణ్ణి కోల్పోయామన్నారు.

చెంచుసుబ్బయ్యశెట్టిని అజాతశత్రువుగా పేర్కొన్నారు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి. విషయనిధి, ధారణా శక్తి అయిన శ్రీ మనుపూరు కోదండరామరెడ్డి ఎన్నో కొత్తవిషయాలు చెప్పారు. చెంచుసుబ్బయ్యశెట్టి కోడి రామమూర్తిని నాయుడుపేటకు పిలిపించి, ప్రదర్శన ఇప్పించి, సన్మానించి పంపారట. శెట్టిగారు ఇనుప గొలుసులు తెంపేవాడట, గడ్డపారలు వంచేవాడట. వ్యాయామం, కళాభిరుచులకు తోడు రాజకీయ చైతన్యం కలవాడు. చెంచుసుబ్బయ్యశెట్టి మొదట జస్టిస్‌పార్టీ వాడు, తర్వాత గాంధీజీ ప్రభావానికిలోనైనాడు. జస్టిస్ పార్టీలో వుండగా శెట్టిగారి పెండ్లికి వెంకటగిరి రాజా తనపట్టపు ఏనుగును పంపారట. శెట్టిగారు దానిమీద ఊరేగారట. శెట్టిగారి ఆనాటి వైభవాన్ని ఇది సూచిస్తుంది. శెట్టిగారు జస్టిస్‌పార్టీలో వుండగా బెజవాడ రామచంద్రారెడ్డికి ముఖ్యుడు; కాంగ్రెస్‌లోవుండగా బెజవాడ గోపాలరెడ్డికి ముఖ్యుడు. పార్టీమారినా బెజవాడ వారిని అభిమానించడం మానలేదని శ్రీ కోదండరామరెడ్డి చమత్కరించారు.

నరసింహ శ్రీ పెంచలగురవ్వశెట్టి చెంచుసుబ్బయ్యశెట్టి మరణంతో నాయుడుపేట ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని బాధపడ్డారు.

ఈ సంస్మరణసభ విశేషాలు గోపాలరెడ్డిగారు చెప్పినట్లు సుబ్బయ్యశెట్టిగారి చిరునవ్వు మామిడ్ల్యాల్నా, పుష్పహారాలన్నీ, సన్మానాలన్నీ దరిదూరభాగ్యం ఈ రచయితకుకూడా కలిగింది. ఆ మంచి మనిషిని మరోమారు సంస్మరిస్తాం!

హరిజన స్త్రీ బలాత్కారం. కలెక్టరు ఔదార్యం

ముసునూరు మజరా చెందు గానిపాలెం హరిజన అవివాహిత స్త్రీ కొరకపాటి వెంకమ్మ (20) 15 తేది పొలం నుండి కట్టెలు తెచ్చుకుంటుంటే, ఆ గ్రామవాసి కలికి కృష్ణారెడ్డి (30) ఆమెను బలవంతంగా ప్రక్కన కాల్వలోకి లాక్కపోయి, నోట్లో గుడ్డ దూర్చి, మానభంగం చేయ ప్రయత్నించాడట ఆ అమ్మాయి కేకలు పెట్టేసరికి, వెనుక వస్తుండిన మరో హరిజన స్త్రీ నరసమ్మ ఆమె రక్షణకుపోగా, కృష్ణారెడ్డి ఆమెను కర్రతో కొట్టాడట. తర్వాత ఎవరిదారినవారుపోయారు. మరురోజు పొలంలో ముగ్గురు హరిజన బాలురు కన్పించగా, కృష్ణారెడ్డి వారి వీపులు బాది వదిలాడట. పోలీస్ రిపోర్టు అయింది. కృష్ణారెడ్డి పరారు దిక్కగించాడు! పశువులే మేలనిపిస్తున్నారు మనుషులు!

కలెక్టరు అర్జునరావు బలాత్కార ప్రయత్నానికి గురైన వెంకమ్మ తండ్రికి వెయ్యి, దెబ్బలుతిన్న బాలురు ఒక్కొక్కరికి ఐదేసి వందల రూపాయల సహాయం చేశారట. ఇకమీద అటువంటి అత్యాచారాలు జరక్కుండా చూస్తానని హామీ యిచ్చారట. ఇలా ధైర్యం అవసరమైన, ధన సహాయం జరగవలసిన సందర్భంలో ఇది?

వెంకటాచలం - ముత్తుకూరు రోడ్డుకు శాపవిముక్తి!

వెంకటాచలం – ముత్తుకూరురోడ్డు నరకానికి రహదారిగా అన్నంత అధ్వాన్నంగా వుంటుంది. ఇన్నేళ్ళుగా శాపగ్రస్తంగా వుండిన ఆ రోడ్డుకు విముక్తికలిగింది- 'వెంకటాచలపతి' కృషి. ఎం. ఎల్. సి. శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి సహాయంతో! ఇది ఆర్-అండ్-బి శాఖ అభివృద్ధికి తీసుకోబడిందట.

బాలిక మానభంగంలో శిక్ష

రాపూరు తాలూకా తేగపూడికి చెందిన రత్నమ్మ అనేపన్నెండేళ్ళ గిరిజనబాలికను, మునిగేటువారి అక్కెం సుబ్బారెడ్డి మానభంగం చేశాడన్న నేరాన్ని, జిల్లా సెషన్సు జడ్జి శ్రీ పి. వి. రంగారెడ్డి విచారించి, ముద్దయికి మూడేళ్ళు శిక్షవిధిస్తూ, 22 తేది తీర్పుచెప్పారు.

ముద్దయి వయస్సు 35. ఏప్రెల్ 19తేది బీడులో పశువుల మేపుకుంటుండిన ఆ బాలికను ఈ కాముడు చెరిచాడనేది ప్రాసిక్యూషన్ వాదం. ప్రాసిక్యూషను పి. పి. శ్రీ సి. రామకృష్ణ, ముద్దయి పక్షంగా శ్రీ పి. బలరామయ్య వాదించారు.

★

చెన్నారెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

దన్నారు. కాని కాంగ్రెసుకు ఎదురీతలో రెండు దశాబ్దాలు జీవితం గడిపిన చెన్నారెడ్డికి అంగీకారమయితే గవర్నరు పదవి ప్రశాంతమైన జీవితం కాగలదు. కాని కాఫీ బోర్డు అధ్యక్షపదవిని రాజకీయాలకోసం వదిలిన వ్యక్తి చెన్నారెడ్డి. నాటికి నేటికి కాలంలో మార్పు వచ్చిందిగాని దాని ప్రభావం ఆయనపైఉందా అనేది స్పష్టంగా తెలీదు.

. . .

కాంగ్రెసు రాజకీయాలుకూడా ఒడ్డున పడివచ్చి ఉన్నాయి. సంతృప్తివర్గం పోలో మంది ఢిల్లీ చేరుకున్నారు; ఇటు ఇందిరా గాంధి మధ్యవర్తిత్వం, అటు కాంగ్రెసు అధిష్టానవర్గంతో సంప్రదింపుల కోసం వెళ్లారు. సయోధ్యవర్గం మంత్రులుకూడా చేరుతున్నారు. అంజయ్య, మండలి, దేవానందరావు యీసయోధ్యవర్గం మంత్రులు.

జనతాపార్టీవారు మాత్రం యీ కల్లోలాన్ని పెంచడానికి పత్రికలను బాగా ఉపయోగించుకొంటున్నారు. జైపాల్ రెడ్డి వంటి యువశాసన సభ్యులు ఇది వరకు నుండి చొక్కారావు మొదలగువారికి సన్నిహితులే. మంత్రి మండలిలో అసంతృప్తివర్గం ఏర్పడిన నాటినుండి వీరికి ఏకీభావం పెరిగింది. అసంతృప్తివర్గం మంత్రులను కలుసుకొనేది, ప్రజల దృష్టిలో వారంతా జనతాలో కలిసిపోతున్నారనే భ్రమ కల్పించే ప్రచారంచేసేది. నిజమే అటు చొక్కారావుకు ఇటురంగారెడ్డికికూడాధాన్సు వస్తే ముఖ్యమంత్రులు కావాలనే కోరిక ఉంది. అందులో దోషంలేదు. జనతాపార్టీలో చేరితే యీ కోరిక నెరవేరుతుందనే భ్రమవారికి కించిత్తయినా వుందని ఎవరూ అనుకోనక్కరలేదు.

నెల్లూరులో ఖాట్లా సంఘటన అదే కాదా? స్నేహితులుగా కల్పిన టి. సి. కొండయ్యతో సమావేశం ఎంతపెద్ద ఊహాగానానికి ఆస్కారమిచ్చిందీ! కొండయ్య హస్తలాఘవం కూడా దానిలో కొంతవుండవచ్చు. అసలు పెద్ద తలకాయలు కాంగ్రెసును వదిలి జనతాపార్టీ ప్రవేశం చేయాలనుకొంటే స్థానికులతో కాక జాతీయ నాయకుల స్థాయిలో అవగాహనకు రావాలి. అన్నా డే లాభసాటి చేరానికి వీలవుతుంది. కాంగ్రెస్ పెద్దలను భారీఎత్తున ఆకర్షించాలనే మోజుకూడా జనతాపార్టీలో సన్నగిల్లింది అని మనం గుర్తుంచుకోవాలి.

ముఖ్యమంత్రిమాత్రం స్వయంగానూ దూతలద్వారానూ సేకరించినరాష్ట్రకాంగ్రెస్ సభ్యుల జాబితాను తయారు చేసుకుంటూనే వున్నారు. చివరకు అసంతృప్తివర్గం మంత్రులు అభ్యంతరం రహస్యాలా నియామకానికి అని తేలిపోయింది. దానికే మనివూని మారేదుకాయగా కాంగ్రెసు వ్యవహారాలలో ప్రజాస్వామిక విధానాల అమలు అంటున్నారు. ముఖ్యమంత్రి ఓపికగా అందరినుండి లిస్టులను సేకరించి పరిశీలిస్తున్నారు. నాటన్నిటిని తరిచి ఒక లిస్టును తయారుచేసి మరొకసారి చర్చలు జరిపి ఇంకొకసారి వడగట్టి అఖిలభారత కాంగ్రెసుకు పంపిస్తారు. ఈలోగా అసంతృప్తివర్గం ఢిల్లీ మంతనాల ఫలితంకూడా తెలుస్తుంది. అంతా రాజీమార్గాన సవ్యంగా సాగిపోతుందనే ఆశ అసంతృప్తివర్గంవారికి కూడా ఉంది.

. . .

అటు జనతా అసంతృప్తి జీవులలోనూ, ఇటు కాంగ్రెసు అసంతృప్తి వర్గంలోనూ కూడా సద్దుమణిగాక డాక్టరు చెన్నారెడ్డి రంగస్థల ప్రవేశం జరుగుతుంది మొన్న రాష్ట్రంలో ఉన్న నాలుగురోజుల్లో పార్టీ ఎత్తుగడ ప్రకారం జనతాపార్టీవారు కలిశారు. కాని అక్కడ ఉన్న నాయకులలో చెన్నారెడ్డిని ప్రలోభపరిచి ఆకర్షించగల స్థాయిగలవారెవరున్నారు? వీరి రాజకీయ అంతస్తు చెన్నారెడ్డికి తెలియనిదా? నువ్వు జనతాపార్టీ నాయకత్వం వహిస్తే నీనాయకత్వాన నడవడానికి మేము సిద్ధమేనని వీరు చెప్పడం వినిపోయిస్తే మరేమిలేదు. అవి చేరారు. మళ్ళీ వారు చుట్టుపక్కలకు ఎవరూపోలేదు.

తర్వాత కాంగ్రెసువారుకూడా కలిసి యీ క్లిష్టసమయంలో మాతృసంస్థకు ఆయన ఎంత అవసరమో చెప్పివచ్చారు. బహిరంగంగా ఆయన చేసిన ఉపన్యాసాలలో కాంగ్రెసు ప్రభుత్వం పైన విమర్శలున్నాయి, జనతాపార్టీ వైఖరిని దుయ్యబడుతున్న వ్యాఖ్యలున్నాయి. అందుకని ఆయన మనస్సు ఎవరికీ ఇదమిత్థంగా తెలలేదు.

అక్టోబరు 3 తేదినాటికి గవర్నరు పదవిని వదిలివచ్చాక రంగురంగుల మతాబాలా నందాలను వెలిగిస్తారు, చేదివుండండి అని మాత్రం వాగ్దానంచేసి డాక్టరు లక్నో తిరిగివెళ్ళారు. ఆయన గవర్నరు పదవికి రాజీనామా కేంద్రప్రభుత్వం కోరికపైనేగాని ఐచ్ఛికమైనదికాదని తేలిపోయింది. అంటే యీసారి పార్లమెంటు సమావేశాలనేసరికి చాలా రాష్ట్రాలలో జనతాపార్టీ గవర్నర్ల నియామకం సంభవించవచ్చు.

దేశీయ వ్యవహారాల మంత్రి చరణ్‌సింగ్‌తో సంభాషణలు జరిపినట్లు, ప్రధాని దేశాయితోకూడా సమాలోచనలు చేసినట్లు చెన్నారెడ్డే వెల్లడించారు. రాజకీయాలలో ప్రవేశించాలన్నకోరిక వారితోకూడా ప్రస్తావించినట్లేకదా! ఫలితంకోసం మనం వేచివుండాలి అన్నారు డాక్టరు.

ఒక్క ముఖ్యమంత్రి మినహాయిస్తే, డాక్టరు చెన్నారెడ్డి రాక అంటే గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్న కాంగ్రెసు వారు ఎందరోవున్నారు. తీవ్రమయిన ఇష్టాయిష్టాలున్న రాజకీయ నాయకుడు చెన్నారెడ్డి. అత్యంత సన్నిహితంగా ఉండిన రాజారాం, మాణిక్‌రావు మంత్రిపదవుల్లో ఇరుక్కొని వున్నారు. వారందరికీ ఆయన కాంగ్రెసు నాయకుడుగా బయటికి రమ్మంటే యీనాడు బయటపడతారా? చూడాలి!

మరి జనతాపార్టీలో చేరితే తెలంగాణా సోషలిస్టువర్గం ఆయనతో మనఃపూర్తిగా సహకరించదనికూడా ఆయనకు తెలుసు. ఒచ్చన్నకు అభ్యంతరం ఉండకపోవచ్చు. కాని జనసంఘీయులకు అంగీకారం కాకపోవచ్చు. అందుకని డాక్టరు చెన్నారెడ్డి రంగప్రవేశ ప్రకాశం తెలిసేసరికి దీపావళి దాటవచ్చు. సందిలోనుండి ఒక్కొక్క పిట్ట బయటపడాలికదా! చెన్నారెడ్డి కూడా జావ్వలా ఆకాశానికి ఎగిరే అవకాశాలు మాత్రం లేవు.

★

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

వి. ఆర్. కాలేజి ఎక్స్‌టెన్‌షన్ కౌంటర్

నెల్లూరు

నెల్లూరు పౌరులకు, బ్యాంకు ఖాతాదారులకు, అభిమానులకు అతోధికముగా సేవచేయుటకై వి. ఆర్. కాలేజీ బ్రాంచియొక్క పనివేళలు ఈ క్రిందివిధముగా మార్చబడినవి,

మామూలు రోజులలో

ఉదయం గం. 10-30 నుండి మధ్యాహ్నము గం. 12-30 వరకు
సాయంత్రము గం. 4-00 నుండి గం. 6-00 వరకు

శనివారము మాత్రము

ఉదయం గం. 10-30 నుండి మధ్యాహ్నము గం. 12-30 వరకు

ఒకనాటి మహానటి సావిత్రి నేడు అవకాశాలకోసం అర్థిస్తూంది!

సావిత్రి ఒకనాడు మహోజ్వల తార. ఆమెకున్న అభిమానులు మరెవరికీ లేరే మోననిపించేది ఆరోజుల్లో! ఆట్లాంటితార, అంతటి ప్రతిభావంతురాలు కాలక్రమేణా తెరమరుగైంది. తెరమరుగైనా మంచివ వార్నివానిగ్గా సేబాధ ఉంటేను. కానిఆమె విషయం ఆట్లాకాలేదు.

'మూగమనసులు' చిత్రాన్ని తమిళంలో తీసిన చెన్నైకు నిప్పుమానిగురై వి. దాని తెలుగు ఎన్టిఆర్ దానాలు-ఎన్టీఆర్ లు-ఎన్నెన్నో చిత్రాలు-నిర్మించిన తెలుగుచిత్రాలకు కాలు - ఎన్ని ఆమెసంపాదించిన యావదాస్తి కరిగిపోయింది.

ఇప్పుడామె తనకొడుకుతో ఒక అద్దె ఇంట్లో ఉంటోంది. ఆర్థికంగా బాగా చితికిపోయింది. తనకొడుకును నటుడ్ని చేయాలని తమిళంలో ఆశ్రాడిచే ప్రయత్నిస్తుంది.

ఈ మహానటి సెప్టెంబరు 15 తేదీన సవేరా హోటల్లో కళాసాగర్‌వారు సన్మానించారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. వాణిశ్రీ, జమున, లక్ష్మి, జయప్రద, జయసుధ, ప్రభ, శోభన్‌బాబు, కృష్ణ, రామకృష్ణ, అల్లు రామలింగయ్య, కృష్ణంరాజు మొదలైన నటీనటులు, డాక్టర్ బి. ఎన్ రెడ్డి, బి. నాగిరెడ్డి, బి. వి. ఎస్. రాజు, ఎం. ఎస్. రెడ్డి మొదలైన నిర్మాతలు, డాక్టర్ మద్దుక్కృష్ణారెడ్డి బి. బి. ఎస్. ఎస్. మణి మొదలైన ప్రముఖులు ప్రసంగించారు.

సావిత్రి తనకు జరిపిన అభినందనకు సమాధానమిస్తూ తనమీద ఎవరూ జాలి చూపి ప్రయోజనం లేదని, తనచేత వేషాలు వేయిస్తేచాలునని నిర్మాతలను కోరింది!

ఇది ఒకటి మరుస్తుంది - అంతే యిదేనేమో! ఒకనాడు ఆమెయింటిముందు కాల్‌షీట్స్ కోసం పడిగాపులుపడిన నిర్మాతల తెగనే యీనాడు ఆమె అర్థిస్తూంది!

> మద్రాసు సినిమా విలేఖరి
> "శారద"

ఎన్. టి. ఆర్. తో మళ్ళీ జానపద చిత్రాలు!

జానపదచిత్రాలు తెలుగులోవచ్చి చాలా కాలమైంది. ఈ తరహా చిత్రాలను నిర్మించటంలో విఠలాచార్య ఒక వరవడి పెట్టాడు. ఆరోజుల్లో ఆయన, కాంతారావు, రాజనాల పేర్లు మోగిపోయాయి. జానపదాల శకం అప్పటి అంతరించింది. తర్వాత క్రైం చిత్రాలయుగం ప్రారంభమై అది ఒక దశాబ్ది కాలం నేలింది! క్రమేణా ఆ ఉధృతమూ అంతరించింది. ఇప్పుడిప్పుడే 'సోషియో క్రైం' అనేచిత్రాలు వస్తున్నాయి.

అంతేపిటికలో కొంత ఫాంటసీ సెంటిమెంట్ మసాలాలూనూ కావుంటూ చివరికి క్రైం చిత్ర వాతావరణంనూడా కలుస్తుంది. ఎన్. టి. ఆర్., శోభన్‌బాబు, కృష్ణ నటిస్తున్న చిత్రాలు ఈ తరహాకు చెందినవే.

ఆ ఇతే తెలుగు సినిమా యిప్పుడొక క్రొత్తమలుపు తిరుగుతూంది. 'అడవి రాముడు' చిత్రం సూపర్‌హిట్ కావటంతో ఎన్. టి. ఆర్. తో అడవుల బ్యాక్ గ్రౌండ్‌లో జానపదలకోగాని, సాహసయాత్ర గానిపెట్టి చిత్రాలు తీసే నిర్మాతలు వస్తున్నారు. నిర్మాత వై. వి. రావు 'సింద్‌బాద్ సాహసయాత్ర' కథను సినిమా స్కోప్‌లో కలర్‌లో నిర్మించే సన్నాహాల్లో ఉన్నారు. ఈ కథ మొత్తం సముద్రంలో ప్రయాణించేస్తున్న ఒకనడవలో జరుగుతుంది. ఆహీరో సాహసకృత్యాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

'అడవిరాముడు' విజయవంతంకాగానే 'ఎదురులేరాముడు' అనే డబ్బింగ్‌చిత్రం కూడావచ్చింది. ఇట్లా అడవిజంతువులతో వచ్చేచిత్రాలు యింకావున్నాయి. కొన్నాళ్ల పోతే ఈచిత్రాల్లోకూడా 'నావెల్టీ'పోతుంది.

అందుకనే యిప్పటిద్దరు నిర్మాతలు ఎన్. టి. ఆర్. తో జానపదచిత్రాలు నిర్మించే సన్నాహం పూర్తిచేశారు. తిరుపతి ప్రొడక్షన్స్‌వారు ఎన్. టి. ఆర్. తో ఒకజానపదచిత్రాన్ని నిర్మించబోతున్నారు. జయా మూవీస్‌వారుకూడా ఎన్. టి. ఆర్. తో జానపదచిత్రాన్ని సినిమాస్కోప్ కలర్‌లో తీయబోతున్నారు. దీనికి ఎస్. డి. లాల్ దర్శకుడు. రామారావు, జమున, సత్యనారాయణ, రాజబాబు, జయప్రద ప్రముఖపాత్రలను ధరిస్తారు. ఈచిత్రం వచ్చేసంవత్సరం ఏప్రెల్లో ప్రారంభమై జూలైలో విడుదలవుతుంది. జయప్రదకు యిదే తొలి జానపదచిత్రమవుతుంది.

'యుగపురుషుడు' ప్రారంభం

ఎన్. టి. రామారావు హీరోగా నటించే వైజయంతిమూవీస్‌వారి 'యుగపురుషుడు' చిత్రం పాటరికార్డింగ్‌తో ప్రారంభమైంది. విజయాగార్డెన్స్‌లో బాలసుబ్రహ్మణ్యం, సుశీల పాడిన యుగళగీతం రికార్డు చేయబడింది - సంగీతదర్శకుడు కె. వి. మహదేవన్.

బాపయ్య దర్శకత్వం వహించే ఈ చిత్రం హైదరాబాద్ అన్నపూర్ణా స్టూడియోస్‌లో నిర్మించబడుతూంది.

ఫటాఫట్ జన్మదినం

సెప్టెంబర్ 16 తేదీన ఫటాఫట్ జయ

—తరువాయి 9వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

పి. వేణుగోపాలరెడ్డి — పెదపుత్తేడు

దాసరి నారాయణరావు దర్శకత్వం వహిస్తున్న 'దేవదాసు మళ్ళీ పుట్టాడు' ఎంతదాకా వచ్చింది? అది 'దేవదాసు' కథకు పొడిగింపా?

★ పాత దేవదాసుకూ దీనికీ ఏమీ సంబంధంలేదు. కేవలం పాత్రలుమాత్రం అవే. షూటింగ్ హైదరాబాద్‌లో ఈనెల 20 తేదీన ఆరంభ మయింది.

ఎల్. వి. ఎస్. ఈశ్వరి

'శిరీ శిరీబాబు' నవలను అక్కినేని నాగేశ్వరరావు దర్శకత్వంలో తెరకెక్కించ బోతున్నారటనే?

★ ఇంతవరకూ అటువంటి ప్రయత్నం ఏమీలేదు.

బి. శ్రీనివాసులురెడ్డి — విడవలూరు

ఈరోజు విడుదలైన చిత్రం శతదినోత్సవం ఉండటంలేదు. ఏమిటిది?

★ ఊళ్ళోవున్న జనమంతా ఒకేరోజు ఆ చిత్రాన్ని చూస్తున్నారా?

అజీజ్‌బచ్చా — చిట్టగుంట

(i) కథ, సంగీతం వగైరా హంగు లన్నీ పుష్కలంగావున్న 'రజారమేష్'ను ప్రేక్షకులాదరించలేదు. ఏమిటి? 'అడవిరాముడు' రోజుకు ఐదు ఆటలు ఆడుతుంది. ఇది ప్రేక్షకుల అమాయకత్వమా? అభిమానమా?

★ 'రాజారమేష్' చిత్రం కనీసం విన్నోదాన్నికూడా యివ్వలేదు. ఎట్లా చూస్తారు ఆ చిత్రాన్ని? అది సీరియస్‌కథ. సన్యాసి అయిన దగ్గర్నుంచి నాగేశ్వరరావును ప్రేక్షకులు ఆదరించలేరు. సన్యాసి కాక ముందు 'ప్రేమనగర్'లో నాయకుడులా ఉన్నాడు. ఏంచేస్తాం?

(ii) ఎన్. టి. రామారావుగారు నంద కుమారులను పరమానందయ్య శిష్యులుగా భావించినట్లుంది. 'చాణక్య - చంద్రగుప్త'లో నందకుమారులను హాస్యగాళ్ళ చేశారే; ఏమనాలి?

★ అందుకే "ఆఫ్టరాల్ జవాన్స్" వంటి ఈ నందకుమారులమీదా చాణక్యుడు శపథంచేసింది అని అంటున్నారు. దాని వల్ల చాణక్యుడు పాత్రపోషణ దెబ్బ తిన్నది.

సి. ఎస్. మురళీకృష్ణ — నాయుడుపేట

'అడవిరాముడు'లో శబరి ఎవరు?

★ పండరీబాయి.

....

అన్నపూర్ణా ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ నాగేశ్వరరావు సొంతం అన్నారు. కాని ఒక పత్రికలో ఆ సంస్థ స్థాపకుడు కృష్ణప్రసాద్ అని వ్రాశారు. ఇంతకూ ఎవరిది ఆ సంస్థ?

★ కృష్ణప్రసాద్ మేనేజింగ్ పార్ట్నర్. చేర్మన్ నాగేశ్వరరావు భార్య అన్నపూర్ణ.

బి. ప్రకాశరావు — నవాబుపేట

మోహన్‌బాబు స్వస్థలం? చిరునామా?

★ స్వస్థలం కాళహస్తి. ఇడను దీన దయాళ్ స్ట్రీట్, టి. నగర్-మద్రాసు-17.

ఎ.ఎస్.ఆర్ అభిమానులు — గూడూరు

చంద్రగుప్తుని కాలంనాటికి అలెగ్జాండరు మరణించాడనీ; అలా ఆ పాత్రను 'చాణక్య-చంద్రగుప్త'లో ప్రవేశపెట్టడం అనుచితంకాదా? పైగా అది చారిత్రకంగా తప్పేనని ఈ శీర్షిక వ్రాసిందేమిటి?

★ చంద్రగుప్తునికి సమకాలికుడే అలెగ్జాండరు. కాని సినిమాకోసం ఆ పాత్రను క్రొత్తగా మలచారు.

ఎల్. గోవిందరెడ్డి — గూడూరు

బాలసుబ్రహ్మణ్యంను మించిన గాయకుడు లేడనా అందరూ అతనిచేతనే పాడిస్తున్నారు? కొత్తగాయకులకు ఇక అవకాశమే ఉండదా?

★ ఎందుకు ఉండదు? మంటసాల ఉండగానే బాలసుబ్రహ్మణ్యం సినిమా అవకాశాన్ని పొందలేదా?

వి వి జి కె. రావు — ఆత్మకూరు

గాయని జమునారాణి, నటి జమునేనా?

★ కాదుకాదు కాదు.

జె. బార్తి సుందరం — మూలపడవ

పద్మాలయావారి 'రామరాజ్యంలో రక్తపాతమా?' అని కొన్ని వాల్‌పోస్టర్లలో, 'రామరాజ్యంలో రక్తపాతం' అని కొన్నిటిలో వుంది. ఇంతకూ ఆ చిత్రం పేరు ఏది?

★ అన్నీ ఒకటే. ఆ చిత్రం పేరు మార్చమని సెన్సారువారు ఫటానికొక మార్పు సూచించారు. దీనికి "రామ

—తరువాయి 9వ పేజీలో

> ప్రశ్నోత్తరావళి
>
> పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.
>
> 'శారద'
>
> 9A/2 దొరసామిగ్రామణి వీధి
>
> మద్రాసు 26



త్రిమూర్తి ప్రొడక్షన్స్‌వారి "దొంగలకు దొంగ" చిత్రంలో జయప్రద, జయమాలిని జాడో ఫైట్ ఫటాఫట్!

In the Court of District Munsiff of Adoni

O.S. 41 of 75 E.P. 189 of 76

Y. Linga Reddy —D Hr.

Boya Ramachandrappa —J.Dr.

Sirs

Take notice that the schedule mentioned properties will be sold in public auction on 15-10-1977 at 11 a.m. in the court primises. Intending purchesers my come and bid in court auction on that day. Necessary particulars can be obtained from court records or decree holder's advocate.

SCHEDULE

Land situated in Upparahallu Village in the registration district of Kosigi bearing the following particulars;

(1) S. No. 312 A. 15-43 C. pyki A 6-00 C. Hectors: 2-43 Taram Rs. 4-10-0, Nature: Inam punji, Value: R. 500 Subject Martgage.

ENCUMBERANCES

(1) Agricultural loan executed by the Talari Thimmappa in favour of government dated 9-6-64 for Rs. 800 at the rate of interest at 6 1/4% per annum.

(2) Mortgage deed executed by the Talari Kesappa, and Ramachandrappa. In favour of Yenigabala Basavana Gowd, dated 17-10-64 for Rs. 350 at the rate of interest at 12% per annum.

—Y. RAMI REDDY
Advocate for D. Hr.

అనంతపురం సబ్‌జడ్జిగారి కోర్టులో

Sc 53/74 E. P. 47/75

ఎ. పి. యస్. ఇ. బి. అనంతపూర్-7 డి

కె. లక్ష్మీదేవి మైనరు గార్డియన్ యస్. ఓబన్న —ప్రతివాది.

వాదిపరం దావాలు వర్తించేశా

పై నెంబరులో డిక్రీ సొమ్ములకుప్రతివాది ఆస్తులు కోర్టుద్వారా ఎక్స్టిక్యూషన్ వేలమునకు తేవడినది. యీ వేలం వాయిదా 28-10-77 తేదీ వేశినారు ఆతేది సవాలందారులున్న కోర్టులో హాజరై సవాలు చేయవచ్చును. ఆక్రైం సవాలుదారు యీవేలం కొంటిన మొత్తంలో 1/4 పాగం మొత్తం డిపాజిటు చేయవలెను. మిగ్గ 3/4 భాగం మొత్తం సేలుసర్టిఫికేటు మొత్తం 15 రోజులలో డిపాజిటు చేయవలెను.

షెడ్యూలు: అనంతపురం డి. డి. సదరి సబ్ డి. డి. కు చేరిన అనంతపురం తాలూకా వంపాపురం గ్రామంలో మైనరు ప్రతివాదికి హక్కుఅనుభవంగల స్థిరాస్తులు:

ఖాతా: 18, స. నెం. 117-2బి ఎ-7-8 మెట్టు తరం: 3-17, హె. 1.283.

ఖా : 18, స. నెం. 361-1 ఎ 8-02 మెట్టు తరం: 1-76, హె. 0.709 సదరు భూములు 6-3-68 తేదీన అనంతపురం బ్యాంకుకు మార్టిగేజి బ్యాంకుకు రూ. 6000 లకు ఆయకం చేసినది. సదరు ఆస్తి వాటికి లోబడి అమ్మవలెను. మొత్తం రూ. 4400 లు

—బి. పెద్దన్న వాది అడ్వకేటు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రు 28-00
6 మాసములకు	రు 18-00
విదేశాలకు	రు 60-00

PLEASE VISIT!
BOMBAY DYEING
Cloth Merchants
Nellore

శ్రీ వెంకటేశ్వర ఫైనాన్సు కార్పొరేషన్
బుచ్చిరెడ్డిపాళెం - నెల్లూరు జిల్లా

26-9-77 తేది 42 వ డ్రా

ఒక్కొక్కరికి రూ 216 ల వంతున మాత్రం
1) 1085 గూడూరు బాలయ్య-ప్రొద్దుటూరు
2) 170 ఎస్. శ్రీనివాసులురెడ్డి- పిడ్డిపురం
3) 964 బెజవాడ దేవసేనమ్మ - బుచ్చి
4) 287 బాల రామయ్య - బుచ్చి
5) 527 పులగం చంద్రశేఖరరెడ్డి అన్నారెడ్డిపాళెం

-మన్నా పెంచలయ్య, మేనేజింగ్ పార్ట్నర్

కావలి డి. ము. కోర్టులో

O. S. No. 166/77

సింగంరెడ్డి కోటేశ్వరరావు -వాది

శ్రీ కృష్ణదేవరాయ గ్రామాభ్యుదయ సంస్థ రిజిస్టర్డు బై సెక్రటరి, నెల్లూరు. -ప్రతివాది.

వాది ప్రతివాదిమీద 5788-00 లకు దావాచేసి, సదరు దావాలో ఐ. ఏ. 530/77 నెంబరున పోలీసప్తి పిటీషను దాఖలుచేసినందుకు దావాలోనున్ను పిటి షన్‌లోనున్ను ప్రతివాదికి నోటీసుల నిమిత్తం తే 22-10-1977 దికి వాయిదా వేసినారు. సదరు వాయిదారోజు ఉదయం 11 గంటలకు ప్రతివాది కోర్టుకు హాజరై ఆక్షేపణలున్నయెడల తెల్పుకోవలెను.

—సింగంపల్లి రామమూర్తి
వాదితరపు అడ్వకేటు

కోవూరు డి. ము. కోర్టులో

O. S. No. 53 of 1977

నిడదవోలు రామచంద్రారెడ్డి -వాది

Vs

1) చెన్నారెడ్డి వెంగారెడ్డి, 2) చంద్రశేఖర రెడ్డి, 3) వేణుంబాకం బుజ్జమ్మ, 4) కొండ్రెడ్డి రాజమ్మ -ప్రతివాదులు

అనువారలకు-

వాది ఈ నెంబరున మీపై దావా వేసినందుకు మీ నోటీసునిమిత్తం 12-10-77 తేదికి వాయిదావేసినారు. కాన సదరు తేదినాడు ఉదయం 10 గంటలకు కోర్టుకు హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడునని తెలియచేయుడమైనది.

—వి. వి. రమణారెడ్డి,
వాది అడ్వకేటు.

నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు ఆఫీసులో

నెల్లూరు అడిషనల్ జిల్లాకోర్టు

ఐ. పి. నెం. 17/76

గుండ్లపల్లి రామానుజం తండ్రి పెదమాల్యశెట్టి, నెల్లూరు, -ఇన్‌సాల్వెంటు.

పై ఐ. పి. నెంబరులో యిన్సాల్వెంటు వల్ల రావలసిన బాకీలకు అయ్యా క్రెడిటర్లు దాఖలుచేసుకొన్న బాకీ రుజువుపత్రము లను వీ క్రెడిటార్లు అయినా ఆక్షేపణలు చేయదలచిన అట్టి ఆక్షేపణలను ఈ ఆఫీసులో తే 30-10-77 ది లోగా దాఖలు చేసుకొనవలయును.

—సి. చలపతిరావు,
అఫిషియల్ రిసీవరు, నెల్లూరు

శివారెడ్డి పద్యాలు

అప్రియ బన్సీలాల్

బన్సీలాలుగారి బందిపై పోలీసు
నేను ఏకాగ్రాసై నెమరువేస్తె,
మారుపేరుతోటి మము త్రిప్పికొట్టాను
పొరబడ్డినావు భ్రమలుడెవడా!

కమ్యూనిష్టులన్న కక్కెర్రబెడుదోను,
కాంగ్రెసువన్న పొయ్యి కరుసుకోను
మందిపెద్ద రెండె నాకు కావల్సింది
పార్టుమీరిపోతె యిద్దరొకటె!

అప్రియమ్ము ప్రియము అత్యంతమదురమ్ము
నియవదన రచన, నిజముచెప్పి
నావ, తూకమేసినావు వాడా లోతు
పాతుంచసి, లోటుపాట్లు తరచి!

పత్రికిపెట్టెరింట్టు ప్రెండ్సుమీలా. లోను
ఆదరించెశక్తి అబ్బెలేదు
మార్చురాదు, పున్నమున్నాన యుకపోదు
పాతగిర్ధ నిను పట్టెనా దు!

ఏది యిమామువకమొ యిడాంతదూరమ్ము
చదువుకోల పట్టి సమ్ముటొగ్గ,
నిజము, నీతిపక్ష నీకేర్పు నీకూర్పు
వెంటబట్ట యింతవరకుమాకు!

అప్పుమొబ్బినట్లు ఏదేదొ రాశావు
కుడుముగొట్టినావు తొలిసిపుటగు,
వల్లుగాల్చుకుంటె వచ్చేదిఏముంది
పెనుగులాటలాట ప్రిస్టేజికి!

గుడికేటిలాతలెవరివా
చెడిబ్రతికినవారలెవరా చెప్పేదెవరూ?
ముదినరుడు నువ్వా నేనా?
మిడిమేలము వనికిరాదు మీకేగదూ!

కత్తిసుత్తినిన్ను కమ్యూనిస్టంటె
వొప్పుకోదుపార్టి వోర్చుకోదు
పత్తపున్నెమునకె కత్తినయ్యిదునారు
కాలువుచ్చారాజ కయ్యమునకు

దబ్బుకొరకయినా దాసోహమనబోడు
రంగుమార్చుకోడు శృంగిపోడు,
మందిపెద్ద మట్టు మర్యాదపున్నట్ల
తెలిసినట్టి, చదువు తెలిసినాస్తి!

బుర్ర విరుసుకోను వ్రైరివేమన్నంటె,
ఎక్కబోనుగడలు తిక్కనంటె
అడిపోసినోడు అత్మబంధువుమాకు
దుయ్యబట్టినోడు దొడ్డనేస్తం.

కావదేనువనక కాంగ్రేసుపార్టీని
పాడియావుఅన్న పాట్లువారె,
గొప్పతప్పవేళ వచ్చిలో అడుగేశ
తెలిసితెలియనోట్ట తేరబోయకు!

కాంగిరేసుపార్టి కట్నంగ లక్షిచ్చె,
బన్సీలాలు కోట్ల ధనమునిచ్చె,
ఏగువ జనతకీకు ఏమిచ్చె? వక్కాలు
పుచ్చుకొంటి దిగిరి రచ్చలోకి?

కొందరు కాంగ్రెసు భక్తులు
కొందరు జనతాకుప్రియులు కొందరురష్యా
బందులు, చీనిమిత్రులు
అందరిమెప్పించ యెవ్వతబ్బుతరంరా!

అవ్వుటాలలేను అవూపుతగ్గింది
చితికారయింది, ఏదో కుంటి
సాకుచెప్పి మాపై సవ్వారిచేయబోకు,
రెచ్చగొట్టబోకు గిచ్చి పిర్ర!

వాళ్ళాడు బియ్యాడి

భిక్షపెట్టినావు బియ్యాడికాకేటి
పాడుకొల్చి పేరసాదకిచ్చ,
అయ్యావార్లగర్ది అలోటు తీర్చును
కొంతవరకు, తృప్తియొంతవరకు?

పట్టుబడితె బిడిబిచ్చెట్టెరి ఒకరేదు
మాటజెపితె చేంతి మార్చరాదు
ఎవరు నీకుసాటి ఏలా. జనార్దనరెడ్డి!
కార్యసాధనల్లా కాంగ్రెసోళ్లా?

అనం కలతలు

అనవెార్లా కలత ఏనాడురాబోదు
పైకి మూతివిరుపు పగటిపూట,
రాత్రిపూటమైత్రి రాజ్యాంగ, యిసి యింటి
గుట్టు, బయటపెడితె పట్టు, సెంక్షు!

★

పెండ్లిండ్లు

(2వ పేజి తరువాయి)

యుడు యామినీచంద్ర, శ్రీ పి. రమణయ్య కుమార్తె స్వర్ణలతను 9 తేది నెల్లూరులో పరిణయమాడాడు. మనసులు కలిసిన, పెద్దలు దీవించిన పర్యాంతర వివాహం ఇది.

గునుపాటి - విజయ

శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి సోదరుడు, నిగర్వి, సిందుహృదయుడు, పదవులు అధికారాల ఆపేక్షలేని అజాత సంపన్నుడు శ్రీ గునుపాటి శ్రీనివాసులురెడ్డి గొప్పసంబంధమే చేశాడు. గొప్ప అంటే ధనంలోకాదు; పేరుప్రఖ్యాతుల్లో, కీర్తి ప్రతిష్ఠల్లో, జనసందోహంలో, పట్టిందిబంగారం కావడంలో గొప్పసంబంధమని, సరితూగే సంబంధమని భావం.

శ్రీనివాసులురెడ్డి రెండవ కుమార్తె భారతికి; విజయ అధిపతి శ్రీ బి. నాగిరెడ్డి మనుమడు అంటే శ్రీ బి. ఎల్. ఎన్ ప్రసాద్ కుమారుడు సురేష్‌కు 9 తేది హైదరాబాదు ఫతేమైదానంలోని ఇన్‌డోర్ స్టేడియంలో వివాహం వైభవోపేతంగా జరిగింది. వెయ్యిమంది ఆహూతులొస్తే మన పెళ్ళిళ్ళు గందరగోళంగా వుంటుంటాయి. అన్నివేలమంది హాజరైన ఆ పెళ్ళి ఎంత క్రమబద్ధంగా, గంభీరంగా, నేత్రపర్వంగా జరిగిందో చూడవలసిందేకాని, చెప్తే అవగాహన అయ్యేదికాదు. ఏర్పాట్లు, మర్యాదలు శ్రీనివాసులురెడ్డికే తగునని పించింది,

ఈ సందర్భంలో మద్రాసు అబట్స్ బరీలో అబ్బాయివాళ్ళ రిసెప్షన్. అది ఒక ప్రవాహం. కార్ల రామందాడిగా వుణ్ణింది. నాగిరెడ్డిగారు వచ్చిన ప్రతిఒక్కరికి అంతస్తుల అతిగమించి పూర్తి నమస్కారంతో ఆదరపూర్వకంగా స్వాగతం చెప్పారు.

గూడూరు రమణయ్య

జగమెరిగిన గూడూరు పత్రికానిర్వాహకుల, పత్రికాసేవకుల పూజబావి, అందరి తలలో నాల్కగా మెలిగే స్నేహ సహృదయశీలి, అప్యాయతకు మరోపేరుఅయిన శ్రీ జి. వి రమణయ్య తనకుమారుడు ప్రసాదరావుకు; మద్రాసు శ్రీ ఎ. రామస్వామినాయుడు కుమార్తె ధనలక్ష్మికి 15 తేది నెల్లూరు శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో వివాహం బంధుమిత్రసమక్షంలో జరిపాడు.

డాక్టర్ కృష్ణారెడ్డి

సత్యసాయిబాబా పిచ్చిభక్తుడు, తొలిసారి పట్టభద్రుల నియోజకవర్గమంటూ ఏర్పడ్డప్పుడు శాసనమండలికి నెల్లూరు నుండి ఎన్నికైన మొదటి వ్యక్తి, రోగనిర్ధారణలో చికిత్సలో ప్రజ్ఞాసాహసాలుగల పెతకొత్తల మేలుకలయిక అయిన ఎం. బి., బి. ఎస్. డాక్టరు, రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, స్నేహపాత్రుడు శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి తనయుడు శేషారెడ్డికి, సిటీమెడికల్ స్టోర్సు వ్యవస్థాపకులు శ్రీ పచ్చిపులరెడ్డి వెంకటరెడ్డి తనయ విద్యకు 15 తేది టవున్‌హాలులో పరిణయం జరిగింది.

విద్యాధికుల వివాహం

జిల్లా సెషన్సుజడ్జిగా రిటైరై విశ్రాంతి తీసుకొన్న గత పుతన్న శ్రీ పెగ్రబ్రాలు బుచ్చిరాజు కుమార్తె, విద్యావతి లీలావతమారి ఎం. ఎ. కు; శ్రీ అన్నదాత వెంకటసుబ్బ య్యాయ్యం కుమారుడు, లాంబాయి అల్విన్ కంపెనీలో అసిస్టెంటు సర్వీస్ మేనేజరుగా పనిచేస్తున్న బాలకృష్ణ సాయిశంకరం వి. ఇ. కి 2 తేది నవాబుపేట కాలిశెట్టివారి సత్రంలో వైభవంగా వివాహం జరిగింది జిల్లాజడ్జి శ్రీ పి. వి. రంగారెడ్డి ప్రభృతి నెల్లూరు న్యాయాధిపతులు, తదితర పెద్దలు అనేకమంది విచ్చేసి వధూవరుల నాశీర్వదించారు.

పొదిలి పెండ్లి

పొదిలి శాసనసభ్యుడు, కందుకూరు దివిజా నాయకత్వానికి స్వర్గీయ చెంచు రామానాయుడుగారి వారసుడైన నిష్కపట నిరాడంబర కాంగ్రెస్‌వాది శ్రీ కాటూరు నారాయణస్వామి కుమారుడు వెంకటనారాయణబాబు బి. ఎ. కు; నెల్లూరు-స్వర్గీయ పచ్చిప వెంగయ్య కుమార్తె మాధురితో 15 తేది కాటూరువారిపాళెంలో వధుని గృహంలో వివాహం జరిగింది.

లేబూరు పెండ్లి

కపటంలేకుండా ముక్కుసూటిగా వ్యవహరించే లేబూరు మిత్రుడు శ్రీ అల్లూరు గోవిందురెడ్డి కుమార్తె సుశీల బి.ఎస్‌సి కి; పోలిరెడ్డిపాళెం స్వర్గీయ పలగాని రమణారెడ్డి కుమారుడు, దంతవైద్య పట్టభద్రుడు డాక్టర్ శ్రీనివాసులురెడ్డికి 9 తేది టవున్ హాలులో వివాహం జరిగింది.

సర్‌పంచ్ వివాహం

సేవాసక్తి కల్గిన తిక్కవరప్పాడు సర్‌పంచ్ శ్రీ రామానాయుడు ఆగస్టు 31తేది శ్రీదేవిని తనస్వగ్రామంలో వివాహమాడాడు. ఆహూతులెక్కువైనా ఆదరాభిమానాలకు కొదువలేదు; అదే రామానాయుడు ప్రత్యేకత. అంతేకాదు, వివాహానంతరం కమ్మని మాంసాహార విందుతో ఆహూతులను సంతుష్టులను చేశాడు

★

మాటకచేరి

(2వ పేజి తరువాయి)

ద్పశ్యం కల్గినవారుకూడా. ఇటీవల కొందరు 'మతపిచ్చిగాళ్ళు' బయల్దేరి, చరిత్ర పుస్తకాల్లోకూడా దూరబడి, వాటి తమపిచ్చికి సంబంధించిన పచ్చి అబద్ధాలుగా మార్చి రాయడానికి ప్రయత్నిస్తున్నారు. అటువంటి 'లత్తి'ని దూరంచేయడానికి కృషిచేస్తున్న చరిత్రకారులు వీరు. వీళ్ళను కమ్యూనిస్టులనడం ఎంత బుద్ధిహీనతో, కమ్యూనిస్టులనడమూ అంత తెలివి తక్కువ.

ఏదియేమైనా ఈ వ్యవహారం యావత్తు పరమ జుగుప్సాకరంగాను, దేశంలోని మేధావివర్గమంతటికీ ఆందోళనకరంగాను తయారైంది. పుస్తకాలను నిషేధించాలన్ననిర్ణయం కనీసం ఆ రచయితలకుగానీ; సంపాదకవర్గానికిగానీ, కడకు ప్రచురణ కర్తలకుగానీ తెలియచేయలేదంటే-ఎందుకీరహస్యం? ఏమిటీగూడుపుఠాణి? పైగా పాఠ్యగ్రంథాలను నిషేధించడం - లేదా సర్క్యులేషన్నుంచి ఉపసంహరించడం-నైగరా నిర్ణయాలు చేయాల్సింది నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ ట్రెయినింగ్ (NECRT) అంతేకాని ప్రధానమంత్రి, మరొక మరొక మంత్రికాదు.

ఇంతకూ ఈనిషేధాజ్ఞల వెనుకవున్న అదృశ్యహస్తం ఎవరిది? ఆర్. ఎస్. ఎస్. దని ఒకానొక ఆంగ్ల వారపత్రిక కథనం. చరిత్ర గ్రంథాలేగాక, పాఠ్యపుస్తకాలను కూడా కమదో. జీ. తమ దిశ్వాసాలకు అనువుగా తయారుచేయించాలనే ప్రయత్నం ఆర్. ఎస్. ఎస్. చేస్తూందని, ఇదికూడా అందులో ఒక భాగమని అంటారు. హిందూమతాభిమానం, వీరపూజ, వ్యక్తి ఆరాధన ధార్మగ్రంథాల్లోకి ఎక్కించడానికి, విద్యార్థుల లేతమనస్సులో ఆభిలాషాలు నాటడానికి వాళ్ళు ప్రయత్నిస్తున్నారని అంటారు.

చరిత్ర రచన మీద ప్రారంభమైన ఈ దాడిని మేధావులందరూ ఎదుర్కోవాలి; తమనిరసన తెలియజేయాలి. ఈ నాలుగు గ్రంథాలను నిషేధించడం అన్యాయం అని అందరూ ప్రతిఘటించాలి. జనతా ప్రభుత్వానికి మన ఆందోళన తెలియజేయాలి; భావప్రకటనా స్వేచ్ఛకు భంగాలు సంకెళ్ళు వెయ్యవద్దని గట్టిగా చెప్పాలి. ఇప్పుడే - ఈ తొలిదశలోనే-మేధావులు తమ నిరసన ప్రకటించకపోతే, ఇది యింకా ముదిరిపోగలదు. తస్మాత్ జాగ్రత్త!

★

పంచాంగం

వర్షహేతువు

77 అక్టోబరు 6 తేదిమొదలు 12 తేదివరకు కటక, బందంగ్ర, సింహ, చంద్ర, శుక్ర, శనిసంబంధ, శుభపలన బట్టుగోదావరి కావేరి మధ్య ప్రదేశమందు వర్షం కురియనున్నది.

హస్తకార్తె

సెప్టెంబరు 27 తేది పగలు గం. 10 టల మొదలు అక్టోబరు 10 తేది రాత్రి గం. 9-57 లవరకు హస్తకార్తెయుండును.

అక్టోబరు తిథులు

1	శని దశమి	సా. 4-25	గం.వ.
2	ఆది ఏకాదశి	సా. 6-09	,,
3	సోమ షష్ఠి	రా. 8-14	,,
4	మంగళ సప్తమి	రా. 10-38	,,
5	బుధ అష్టమి	రా. 12-23	,,
6	గురు నవమి	రా. 2-04	,,
7	శుక్ర దశమి	రా. 3-29	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

★

లాభసాటి క్రొత్త పైరు

"నిత్యకల్యాణి"

విదేశాలకు ఎగుమతియగుచున్న మందుమొక్క. ఎకరాకు 5 వేల వరకూ రాబడి. బోర్లు, బావులక్రింద పండించుటకు శ్రేష్ఠం.

—పూర్తి వివరాలకు—

హెర్బ్స్ ఇండియా

15/144, జేమ్సుగార్డెన్ - నెల్లూరు-2

కావలి డి॥ ము॥ కోర్టులో

E.A. 93 of 77 O.S. 127 of 65

శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం, బుచ్చిరెడ్డిపాళెం represented by its hereditary trustee దొడ్ల మస్తు కృష్ణారెడ్డి —పిటీషనరు.

1. ఉయ్యాల వెంకటమ్మ వగైరా
2. దల్లా రమణమ్మ W/O రంగయ్య అనువారికి —రెస్పాండెంట్లు.

ఈ నెంబరున వరిపోయిన వుయ్యాల రంగయ్యను నిమ్ము వార్సుగా చేర్చమని వార్సు పిటీషను పెట్టినందుకు మీకు నోటీసుకుగాను 15-10-1977 తేదికి వాయిదా వేసియున్నారు. కాన మీరు వాయిదారోజు పగలు 10 గంటలకు మీరు హైకోర్టులో మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో యెక్సుపార్టి చేయబడును

—వంకేరు రమణారెడ్డి, అడ్వకేటు.

సోమశిల

(4వ పేజీ తరువాయి)

అంటే పెద్ద ఎత్తున ప్రయత్నం జరిగి దని కూడా విన్నాను.

నిర్దిష్టమైన విషయమేమిటంటే పెన్నా ప్రాజెక్టు ప్రయోజనాలపై ఇంజనీరింగ్ శాఖ సమాధానం ప్రభుత్వానికి అందకముందే, వచ్చే ఏడులో ఉత్తర తూము కాలువలకు రెండు దశల విభజన జరిగింది. తూము, కాలువ శక్తి 200 క్యూసెక్కులకు, కాలువ పొడవు 19 మైళ్లకు మాత్రం పరిమితం చేశారు. అంటే ఆ తూము ద్వారా పెన్నా వరదలు పాగునేసి పెన్నా కాల్వతో కలిపి 22 వేల ఎకరాలకే పొడుదల వసతి కలుగుతుం దన్నమాట. మహిమలూరు వి ర్కాలో కొంతభాగానికి, ఆత్మకూరు, అనుమ సముద్రంపేట, దిగువ ఫిర్కాలకు ఇది ఉత్తు ప్రయోజనకారి కాదు. ఈ ప్రాంతా లకు కూడా ప్రయోజనకారిగా తూములు, కాల్వ నిర్మాణం కావాలంటే, విభజన పెండరను అపివేసి, విభాజన జరిపించడ మొక్కటే మార్గం. దీనిపై డిసెంబరులో ఆత్మకూరు తాలూకా ప్రతినిధివర్గమొకటి ముఖ్యమంత్రిని, మైనర్ మీడియం ఇరిగే షన్ మంత్రులను, చీఫ్ ఇంజనీరును కలుసుకొని, పెండర్లు ఆపి, వెనుకబడిన ప్రాంతాలకంతా వుపయోగపడేటంధంగా తూములు కాల్వలనిర్మాణం ఇప్పుడే జరగా లని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం వుదారవైఖరినే అవలంబించింది, టెండర్లు ఆపు చేస్తూ ఉత్తరువులిచ్చింది. ఈ లోగా మొత్తం తాలూకాకు నీరు అందించుటకు తగిన తూము, కాలువలకు ప్రపోజల్సు పూర్తి అయ్యాయి.

అగస్టు 30 తేది సోమశిలలో ఈ తూము కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఉత్తరకాల్వ తూము 200 క్యూ సెక్కుల నుండి 580 క్యూసెక్కుల నీరు పారేటట్లు పెంచబడింది. కాలువ పొడవు 19 నుండి 40 మైళ్ళ వరకు, అంటే కలిగిరి వరకు పొడిగించుటకు నిర్ణయించబడింది. దీనికి ప్రభుత్వ ఉత్తరువు అవసరం. ఈ మార్పుల అవసరమేమిటో కేంద్రప్రభుత్వా నికి తెలియచేయబడింది. కేంద్రం దీనికి వెంటనే ఆమోదం తెలవుతుందనడంలో సందేహంలేదు. ఉత్తరువు వచ్చిందాకా ఆగ కుండా, పై పద్ధతిలో విస్తృతమైన తూము నిర్మాణం, కాల్వల త్రవ్వకం ప్రారంభించ వలసిందిగా నెల్లూరులోని డివిజనల్ ఇంజ నీర్లను ప్రభుత్వం ఆదేశించినట్లు రూఢిగా తెలుస్తున్నది. ఇదీ దీంకథ! ఇప్పుడిక ప్రభుత్వ ఉత్తరువు త్వరగా చేరేటట్లు చూడడం అందరి విధి. ఈ విషయంలో పార్టీ వైరుధ్యాలు, ముఠా ప్రయోజనాలు విస్మరించి అందరూ కృషిచేయడం అవ సరం. ఇది పార్టీల ప్రాజెక్టుకాదు, ప్రజల ప్రాజెక్టు. పార్టీలు వుంటాయి పోతాయి, ప్రజల ప్రాజెక్టు శాశ్వతంగా వుంటాయి!

పోతే దక్షిణకాల్వ తూము విషయం ఇంకా తేలలేదు. 200 క్యూసెక్కుల నీరు వచ్చే తూము-కాల్వమాత్రమే స్థిరమైవుంది. ఇది నిరుపయోగమని వేరుగా చెప్పనక్కర లేదు. మద్రాసుకు నీటిని సరఫరా చేసే ట్లుంటే ఈతూము కాలువపైనా 5000 క్యూ సెక్కులకు తగినదైవుండాలి. నెల్లూరు జిల్లా దక్షిణ మెట్టతాలూకాలవారు దీనిని తక్షణ సమస్యగా తీసుకొని ఆందోళన ప్రారం భించాలి.

సోమశిల రిజర్వాయరు ఎత్తు 345 అడు గులు. ఇంత పెద్ద రిజర్వాయరు నిర్మిస్తూ, ఇతీశ్వరలో కృష్ణనీరు దీసుకువస్తూ, సోమ శిల ప్రాజెక్టు తరతరాల నెల్లూరుజిల్లా ప్రజల బంగారుకలలపంట కానున్నప్పుడు, అది సర్వప్రజలకు సమగ్రంగా వినియోగ పడేట్లు చూడటం తమ ధర్మంగా వ్యక్తి ఒక్కరు భావించి కృషి చేయాలి. ★

తొలిసంపుటాలలో....

(4వ పేజీ తరువాయి)

సారథైతే నేమిరా
సేవకుడు ప్రజాసేవ జేసితె
పేదతనమే హెచ్చురా ॥మం॥
కు ముకోపదేయేమిరా- మరి
గుణముగలిగితె చాలురా
కులము పెద్దలై నీచగుణులై
కుంగిపోతున్నారురా ॥మం॥
దనువుతోపని యేమిరా- గుణ
సరసతుంటే చాలురా
దనువుకున్న ద్రోహికంటె
రాకలోనే హెచ్చురా ॥మం॥
వేదాంతపు గొడవరా- యిది
వెరితే కనబడునురా
దొంగదిలంకను వనముకంపితె
దోచుకు టిది. తెలియరా ॥మం॥
దొంగవాడి భార్యరా- అది
తుంకు ముండ మోపెరా
దొంగవెధవల లంచగొండుల
తోంటితేనే మేలురా! ॥మం॥
కండ్లు గలిగిన ఫలమురా- నిజ
గతుల నరయుట కొరకెరా,
కండ్ల ముందర దోచుతుంటె
కాంచలేవదియేమిరా ॥మం॥
ఇంటపక్షుల చిక్కురా- ఇది
ఇంకజాపితె చచ్చురా
అంటిచిరిగే పక్షిలోనే
ఇంటప్రాణము లుండురా ॥మం॥
పక్షిలాస్తె కొద్దిరా- దీం
పలకబూస్తె మనమురా
గంద ఛేదంబు సయితము
గడగడ వణికేనురా ॥మం॥
ఉకలుగొంకే పక్షిరా- ఇది
ఉండె కొంపకు చేటురా
వరిదినెత్తిర వెట్టుకొంటె
గొరిగివేసి పోరురా ॥మం॥
ద్రోహచింతలు మానురా- నీ
దొనగులన్నియు తొలగురా
వెర్రి తొర్రి వెంగళప్ప
వెర్రి వేదాంతమురా ॥మం॥

-ఇది పైకి చూడ్డానికి అమాయకంగా వేదాంతపరమైన గీతంగా అనిపించవచ్చు కాని, కాస్త లోతుగా పరిశీలిస్తే నిజానికి ఎలక్షన్ పాట. అప్పట్లో నెల్లూరుజిల్లాలో స్థానికసంస్థలకు జరిగినఎన్నికల్లో వెంకట గిరి తాలూకా బోర్డు టౌన్స్కిల్‌కు రాజా గార్ల పక్షంగా బొప్పల్లి వెంకటరామారావు గారు నామినేషన్ వేశారు. ఆయనకుపోటీగా మోపూరకు చెందిన ఇనుకొండ నారా యణస్వామి అనే మంగలి అతను నామినే షన్ వేశారు. అతడు మొదట రైతు తర్వాత మంగలి అయినాడు. పేదవాడు. తెలుగు, ఇంగ్లీషు కాస్త చదువుకొన్నవాడే. వెంకట్రామారావుగారేమో సుప్రసిద్ధులు, అప్పటికి పన్నెండేళ్ళుగా తాలూకా, జిల్లా బోర్డుల్లో సభ్యులుగా ఉన్నవారు; డబ్బూ పలుకుబడీ గల్గినవారు. అయినతో పాపం, ఈ పేదవాడు పోటీకి తలపడ్డాడు చివరికి ఈ మంగలి ఓడిపోయాడు.

ఆ మంగలికి మద్దతు యివ్వడానికి గాను, అతని ప్రచారానికిగాను ఈ పాట రామానాయుడుగారే రాసినట్లుంది. అందు వల్లనే ఇందులో అన్యాపదేశంగా, భావ గర్భితంగా జమీందార్లను విమర్శించేకొన్ని చరణాలు కనబడ్తాయి. ★

ఏ. సి. వర్ధంతి

(4వ పేజీ తరువాయి)

అది ప్రజా.గా వ్యక్తి కార్యకర్తల గొప్ప. ఏఒక్కవ్యక్తి అది తనగొప్పగా తీసుకో డానికిలేదు" అన్నాడు దీని భావమేమో వేరుగా చెప్పాలా?

చివర్న గోపాలరెడ్డిగారు-ఏ.సి.జిల్లాలో ఒక మహత్తర శక్తి. సింహపురికొక సిం హంగా ఉండినవ్యక్తి. పదవులకన్నా ఆయన వ్యక్తిత్వం గొప్పది. ఆయనకు మనుషులు కావాలి; మనుషుల కష్టాలు తీర్చాలనేదీక్ష ఆయనది. జిల్లాలోని వెనుక బడిన ప్రాంతాలకాయన ఎంతో సేవ చేశారు. ఆ రాపూరు, ఉదయగిరి, ఆత్మకూరు వగైరా తాలూకాలు అభివృద్ధి అయినప్పుడే ఆయన స్వప్నం సాక్షాత్కరిస్తుంది- అన్నారు. వి.సి. వర్ధంతి కాకుండా, ప్రతి యేటా ఆయన జయంతి జరపవలసిందని సూచించారు.

శ్రీ పుల్లా బలరామరెడ్డి వందన సమ ర్పణ తర్వాత సినీ గాయకుడు వి. రామ కృష్ణ బృందం చెవికి వసందైన విందు చేసింది. మొత్తమ్మీద 'షో' అంతా తెలా షగా ఇంచింది. ★

సినిమా

(7వ పేజీ తరువాయి)

లక్ష్మి పుట్టినరోజు. ఆమె తండ్రి దశరథరామ రెడ్డి నెల్లూరీయుడే. దాదాపు 25 సంవత్స రాలక్రిందటే మద్రాసు వచ్చి సినిమా రంగంలో దర్శకత్వశాఖలో చేరాడు. ఇటీ వల విడుదలైన 'మాయింటిదైవం' చిత్రా నికి ఆయన సహకార దర్శకుడుగా పని చేశారు కూడా.

ఆయనకుమార్తె జన్మదినం ఆయన జరి పించింది కాదు. ఆ అమ్మాయే జరుపుకొంది. మీనాక్షి కళ్యాణ మంటపంలో రాత్రి విందుభోజనం కూడా ఏర్పాటు చేసింది. జన్మదినానికి సినీమాతారలంతా శుభా కాంక్షలందచేశారు.

జయలక్ష్మి పంపిన ఆహ్వానపత్రం పసిపిల్లలా ముద్దొస్తూఉంది. ఆ కార్డుకు ఎడంప్రక్కగా తాను చిన్నప్పటి పసి పాపగా పారాడుతున్న ఫోటోను ప్రచురించింది "నేను సెప్టెంబరు 16 తేదీన పుట్టానని మా నాన్నగారు చెప్పారు! కనుక మీరంతావచ్చి దీవెనలందించండి" అని ప్రచురించింది.

గూడవల్లి రామబ్రహ్మం శిలావిగ్రహం

1939 లో గూడవల్లి రామబ్రహ్మం గారు 'మాలపిల్ల' చిత్రాన్ని తీసి పెద్ద సంచ లనాన్ని సృష్టించారు. 'మాలలుమాత్రము మనుషులుకారా' అని ఆరోజుల్లోనే ఆయన ఎలుగెత్తారు.

ఆ తర్వాత జమీందారీవిధానాన్ని రద్దు చేయాలని 'రైతుబిడ్డ'చిత్రాన్ని నిర్మించారు. ఈచిత్రానికి పెట్టుబడి పెట్టిందికూడా జమీం దారులే. అయితే తాము పెట్టుబడిపెట్టే చిత్రం కథ ఏమిటో వారికి తెలీదు. కథ చెప్పకుండానే ఆయన వాళ్లచేత పెట్టుబడి పెట్టించారు 'రైతుబిడ్డ' విడుదలయిన తర్వాత పెద్ద అలజడి బయలుదేరింది. చిత్రం సెన్సారు అయినాకూడా ఆనాటి మద్రాసు రాష్ట్రప్రభుత్వం దాన్ని నిషే ధించింది. రామబ్రహ్మం ప్రభుత్వంతో పోరాడి, అధికారులకు నచ్చచెప్పి చిత్రంపై విధించిన ఆంక్షను తొలగింపచేశారు. కాని 'రైతుబిడ్డ' ప్రింట్లను ఆనాటి నైజాం ప్రభుత్వం తగులబెట్టింది.

గూడవల్లి రామబ్రహ్మం స్వతంత్ర భావాలవ్యక్తి. నిత్యఖద్దరుధారి. పత్రికా సంపాదకుడుగా ఆయన 'ప్రజామిత్ర' వారపత్రికను నడిపారు. ఆ పత్రికద్వారా ఎందరో సినీమాకవులున్నరించారు.

ఆయన స్థాపించిన సారథీ ఫిలింస్ ఎన్నోచిత్రాలను నిర్మించింది. ఆ కార్యా లయం 'అన్నపూర్ణ'వలె. రామబ్రహ్మం గారు నటీనటులు, పనివాళ్ల సౌకర్యార్థం ఆఫీసులో ఒక 'మెస్' ను కూడా నడిపే వారు. సినిమా పరిశ్రమకు చెందిన ఎవ రైనా వస్తుఇంటికి కూడదని ఆయన ఉద్దేశ్యం.

సినిమా పరిశ్రమకు ఆయన ఎనలేని సేవచేశారు. ఫిలించేంబరు అధ్యక్షుడుగా ఆంధ్రా ఫిలిం పరిశ్రమాభివృద్ధికి ఒక బృహత్పథకాన్ని వేశారు. కాని ఆయన ఆచరణలో పెట్టకుండానే అస్తమించింది ముప్పయినసంవత్సరాలపైనే అయింది.

ఆయన శిలావిగ్రహాన్ని విజయవాడ ఏలూరుకాల్వ ప్రక్కగావున్న పార్కులో ప్రతిష్ఠించేందుకు సన్నాహాలు జరుగు తున్నాయి.

అక్కినేని జన్మదినం

20తేది అక్కినేని జన్మదినం-నెల్లూరులో రెండు సంస్థలు పోటీమీద జరిపాయి. ఒకటి-అక్కినేని ఆర్ట్స్ అసోసియేషన్; మరొకటి అక్కినేని కల్చరల్ అసోసియే షన్ పేరులో తేడాలేకాని మూతున్నీ ఒక్కటే!

అక్కినేని ఆర్ట్స్ అసోసియేషన్ వారి సభకు ఎమ్మెల్సీ శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్య క్షించారు. నటులు గిరిబాబు కె.వి. చలం, కవిత, సంగీతదర్శకుడు చలపతిరావు పాల్గొన్నారు సంస్థ అధ్యక్షుడు సి. సుబ్బారెడ్డి స్వాగతించారు; గౌరవా ధ్యక్షుడు జి. సుందరరామరెడ్డి వందనాలు చెప్పారు.

ఈ సందర్భంలో జరిపిన పాటల పోటీల్లో పి. సుజాత (నరసారావుపేట), పి. నరసయ్య (కొత్తగూడెం) ప్రథమ బహుమతి; బి. జయలక్ష్మి (నెల్లూరు), ఎన్ హనుమంతరావు (బాపట్ల) ద్వితీయ బహుమతి; బి జి. విద్యావతి(ఉదయగిరి), ఎ. ఆదినారాయణరావు (మండపేట)- తృతీయ బహుమతి; జి. సుజాత, పి. డి. ఆర్. ప్రసాదరావు (రైల్వేకోడూరు) మెరిట్ బహుమతులు పొందారు.

అదృష్టవంతురాలు విడుదల

చక్రవర్తి దర్శకత్వాన జగదీష్ కృష్ణ ప్రసాద్ నిర్మించిన 'అదృష్టవంతురాలు' చిత్రం పూర్తిఅయి చాలాకాలమైంది. చక్కని కుటుంబగాథా చిత్రం. ఇందులో చలం, ప్రభ, సత్యనారాయణ, దేవదాస్, నాగభూషణం, కృష్ణమోహిని, జానకి, ఉదయచంద్రిక, జయమాలిని, మమత, విజయభాను, వై. విజయ, మీనాకుమారి మాస్టర్, తదితరులు నటించారు.

మూడాకు సన్మానం

మద్రాసులోని టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అసోసియేషన్ వారు తమ పదకొండవ వార్షికోత్సవ సందర్భంగా హాస్యనటుడు 'మూడా'ను సన్మానించారు. ఆ ఇన్‌స్టిట్యూట్‌లోని వారంతా ఇంజనీర్లు, ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, కేరళ, పాండిచేరి రాష్ట్రాలకు చెందిన వారందరికి అదొక్కటే! 'మూడా' కూడా ఇంజనీరే కాబట్టి సన్మానం సబబుగా ఉంది. ఆనాటి సభకు తమిళనాడు సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి పి. టి. సరస్వతి ముఖ్యఅతిథిగా వచ్చారు.

సన్మానంతరం – మూడా ఏకపాత్రాభి నయంచేసి ఇంజనీర్ లెక్చరర్లందరినీ నవ్వించారు. ★

ప్రశ్నలు

(7వ పేజీ తరువాయి)

రాజ్యాలో రక్తపాతం" అని విడుదలకు అంగీకరించారు.

పి. కృష్ణమూర్తి - దేవాల

ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా బహు మతి పొందిన 'ఊరుమ్మడి బ్రతుకులు' ఏ కేంద్రంలోనూ 15 రోజులకు పైగా పోలేదు. ఉత్తమచిత్రాలకూడా ఇట్లా ప్రదర్శకులను పొందలేకపోతే ఇక మంచి చిత్రాలెట్లా వస్తాయి?

★ ఆ చిత్రాన్ని డిస్ట్రిబ్యూటర్లెవరూ తీసుకోవడానికి ముందుకు రాలేదు. వచ్చిన లక్ష్మీ ఫిలిమ్సువారుకూడా రెండువారాలకే థియేటర్లను బుక్ చేశారు. అంతకు మించి పోడం వారి అంచనా. అందుకే డిస్ట్రి బ్యూటర్ల సహకారంకూడా లేందే మంచి చిత్రాలు రావంటారు.

కె. ఎస్. రెడ్డి - వినూను

ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాలంటే ఇంటర్ పాసై వుండాలా?

★ ప్యాసుకావాలి.

ఐ. దయాకరరెడ్డి - బుచ్చి

కృష్ణ 'దేవదాసు' తీసి నాలుగైదేళ్ళ దాకా కోలుకోలేని దెబ్బతిన్నాడు. శోభన్ బాబు 'కురుక్షేత్రం'తో కృష్ణసామ్రాజ్యం పెద్ద పేరు తెచ్చుకొన్నాను. అగ్రనటు ద్వయుడిత్రాలు అత్యధికంగా వసూళ్లు చేస్తున్నాయి; చిన్నహీరోలైన మురళీ మోహన్, శ్రీధర్, రంగనాథ్ చిత్రాలు కృష్ణ, శోభన్‌బాబు చిత్రాలకంటే ఎక్కువ రోజులు ప్రదర్శించబడుతున్నాయి. ఈ పరి స్థితి మరొక రెండేళ్ళు ఇట్లాగే సాగితే కృష్ణ, శోభన్‌బాబు పెద్దహీరోలధాటికి చిన్నహీరోల పోటీకి ఆగలేకపోతారేమో?

★ కృష్ణ వ్యాపారదక్షుడు. అతనికి కావలసింది వ్యాపారం. దాన్ని బాగానే చేసుకుంటున్నాడు. ఇక 'కెరీర్' 'దేవ దాసు'తో దెబ్బతిన్నదంటారా? దాన్నతను లెక్కచేయలేదు. తన 'దేవదాసు' ఉత్త మంగా నిర్మించబడిందనే అతని దృఢ విశ్వాసం. వసూళ్లు బాగుంటే ఆ చిత్రం ఆర్థిక విజయాన్నికూడా పొందేదని అతని నమ్మకం. 'కురుక్షేత్రం' విషయమూ అంతే!

ఇక శోభన్‌బాబు అంటారా - కురు క్షేత్రంలో కృష్ణుని పాత్రపోషణ బాగా లేదని అన్నారు. కృష్ణునికో తీసిన దృశ్యా లను విడుదలయే కాపీల్లో కొన్ని తీ తీసేసి నానారభస చేశారు. అందువల్లనే అతని 'ఇమేజ్' దెబ్బతిన్నది.

చిన్నహీరోలు పైకి రావలసిందే. వారూ సైవారిలాగా పోటీలకు పోకుండా జాగ్రత్త పడాలి. చిన్న హీరోల చిత్రాల్లో కథకు ప్రాముఖ్యం యివ్వడమే విజయానికి కారణం. ★

OPENING SHORTLY
AT
NELLORE
XEROX
Photo Printing Services
-Copying in 50 Seconds-
For accuracy, economy
IN
Copying
SRI RAGHAVA
INSTANT
COPYING CENTRE

కోర్టు ప్రకటన సవరణ

16-9-77 తేది 'జమీన్‌రైతు' 8 వ పేజీలోని 1st Additional Subordinate Judge Court, Kakinada O. S. No 46/73 E. P. No. 231/74 గారి కోర్టు ప్రకటనలో వేలం తేది 27-10-77 అని అచ్చు పొర పాటు జరిగింది. దానిని వేలం తేది 26-10-77 గా చదువుకో మనవి.

— మేనేజరు, జ. రై.

ఎ. సి. బి. దాడుల బారినుండి గ్రామోద్యోగులనురక్షించకుంటే ఇక శిస్తువసూళ్లుకూడా జరగవు!

-రాష్ట్ర మహాసభ హెచ్చరిక

విద్యుక్తమైన బ్రహ్మాస్త్రం అన్నట్లు, ఎ.సి.బి. నిరోధకశాఖవారు ప్రతిష్ఠాలో పానం- గ్రామోద్యోగుల మీద విరుచుకు పడటంతో వారిలో కాస్తా ఇటలిక కలవరం కల్గిస్తున్నాయి. 24, 25 తేదుల్లో టౌన్ హాల్లో జరిగిన ఆంధ్రరాష్ట్ర (ప్రదేశ్ గాదు) గ్రామోద్యోగుల సంఘం 33వ వార్షికోత్సవ సభల్లో ఉపన్యాసాల్లోనే ఎ.సి.బి. వారి మీదనే ఎక్కుపెట్టబడ్డాయి. అంతే కాదు; ఆరెండు రోజుల్లో ఒక్కడికి పోలె రైన విగ్రామోద్యోగిని కదిలి దినా,'' ఈ అరెస్టు లేమిటండీ? ఇంత అన్యాయం ఎక్కడైనా ఉందా? దేశమంతా లంచగొండులకు గడ్డుబోయినట్లు మేమే దొరికామా వీళ్ళకు? ఇక మేము గ్రామాల్లో ఉద్యోగాలు చేసేదెట్లాగండీ?'-అంటూ ఆవేశంతో ఆవేదనతో మాట్లాడారు.

నిండుగా దండిగా రెండురోజులు జరిగిన ఈ సభలకు మంత్రులు ఎగనామం పెట్టినా, ప్రతినిధులు మాత్రం హెచ్చు తక్కువ 1500 మంది హాజరయ్యారు. రెవిన్యూమంత్రి శ్రీ పి. వరసారెడ్డి నెల్లూరు వచ్చారు కానీ, స్వల్ప అనారోగ్యంతో పెద్దాసుపత్రిలో చేరారు; సభకు రాలేకపోయారు. మనమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డిగారూ రాలేదు- బహుశా 'అసంతృప్తి' కార్యక్రమ నిమగ్నులైఉండినారో ఏమో!

తొలిరోజు ప్రతినిధుల దర్బలు నడిచైనా. రెండవరోజు సభను గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ గోగినేని నాగేశ్వరరావు అధ్యక్షించారు. నె.జి. గ్రా. సం. అధ్యక్షుడు శ్రీ పొన్నపోలు వేణుగోపాలరెడ్డి స్వాగతించారు. రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ పితామహుడు ప్రధానకార్యదర్శి శ్రీ వై. వి. శివరావు, పార్లమెంటు సభ్యుడు, ఆంధ్రరాష్ట్ర



రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడుగా ఎన్నికైన నెల్లూరీయుడు
శ్రీ దేవళ్ల దశరథరామిరెడ్డి

గ్రా. సం. ప్రధానకార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ ప్రభృతులు ఉపన్యసించారు. అందరి ఉపన్యాసాల్లో సారాంశం ఒక్కటే- ప్రభుత్వం గ్రామోద్యోగ వ్యవస్థ స్వరూపస్వభావాలను అవగాహన చేసుకోవడంలేదని; తామూ పార్ట్‌టైమ్ ఉద్యోగులమైనా హోల్‌టైమ్ ఉద్యోగుల వలె పనులు చేయిస్తున్నారని; పట్వారీ లేక దర్శంతో అధికారులు తమను హింసిస్తున్నారని; అవినీతి నిరోధక శాఖవారు తమమీద దాడిజరపడం అన్యాయం, అక్రమం అని; తమను అవినీతినిరోధక శాఖవారినుండి ప్రభుత్వం రక్షణకల్పించకపోతే గ్రామాల్లో శిస్తువసూలు ఇక జరగడం మానుకోవలసి వస్తుందని; పట్టాదారు పాసుపుస్తకాలను జారీచేయడంలోని యిబ్బందులు నివృత్తికి వెంటనే సర్వే సెటిల్మెంట్, జాయింటు పట్టాల విభజన జరిపించాలని అన్నారు.

సంజీవయ్యగారి పితూరీ చెప్పాడు. బ్రిటిష్ హయాంలోనాటి, హార్స్లీకొండ క్షేత్రం జిల్లా కలెక్టరుగా ఉండేవాడట. మదనపల్లివద్ద 'హార్స్లీహిల్స్'కు ఆయన పేరే ఏర్పడింది. ఆయనకు ఆ కొండమీద కొంతభూమి కావల్సివచ్చి, ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొన్నాడట. అదేసమయంలో మిషనరీలు కూడా అదే స్థలానికి అర్జీ పెట్టుకొన్నారట. గ్రామకరణం సిఫారసు చెయ్యాలట. కలెక్టరు గుర్రం ఎక్కి నేరుగా కరణం యింటికివచ్చి, ఫవాబుచేసి పెట్టమని చేతులు పట్టుకొని, చేతికో ఒక పచ్చకాగితం పెట్టివెళ్ళాడట. దీన్ని 'లంచం' అంటారా అని అడిగారు సంజీవరావుగారు.

ఒక ప్రోనోటు రాసిస్తే ఐదురూపాయలు చేతిలో పెడ్తారు; సరికొదాక్యుమెంటు రాస్తే రు 10 లు బహుమానం యిస్తారు. తమయింట్లో పెళ్ళిచేసుకొంటూ కరణంగారికి దక్షిణ తాంబూలంయిచ్చి, వధూవరులను ఆశీర్వదించమంటారు- ఇదంతా లంచమా?- అని ప్రశ్నించారు ద్రోణంరాజు సత్యనారాయణ. నిజమే! ఇటువంటి వాట్ని లంచాలక్రింద పట్టుకొంటే అన్యాయమే కదా? ఐతే పట్టుకొంటున్నది ఇటువంటివా అన్నది వేరొక ప్రశ్న!

ఆఫీసుల్లో గ్రామోద్యోగులను నీచంగా చూస్తున్నారని సంజీవరావుగారి ఆరోపణ. వరండాల్లో కూచుంటే పోలీసుకానిస్టేబిల్ వచ్చి తరుమగొడుతున్నాడట. ఆ మాట అంటూ- ఈనాటి మన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికూడా ఒకనాడు గ్రామోద్యోగే; ఆనాడు దస్త్రం చేతపట్టుకొని తాలూకాఫీసు వరండాలో తిరిగినవాడే- అన్నాడాయన!

జిల్లాకలెక్టరు శ్రీ సి. అర్జునరావు గ్రామోద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి అక్టోబరు మొదటివారంలో సమావేశం ఏర్పాటుచేస్తామన్నారు; వారికి తన సంపూర్ణ సహకారం వుండగలదన్నారు. డి. ఆర్. ఓ. శ్రీ జయేంద్ర సింగ కూడా మాట్లాడారు. రాష్ట్రసంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. వి. నారాయణరావు నివేదిక తర్వాత, తీర్మానాల నామోదించారు. పనిభారం తగ్గించాలని, ఎ.సి.బి నుంచి రక్షణ యివ్వాలని, సర్వేసెటిల్మెంటు, జాయింటు పట్టాల విభజన జరగాలని, ఇట్లా అనేకనేక తీర్మానాలు చేశారు.

తర్వాత జరిగిన ఎన్నికలలో మనజిల్లా గ్రామోద్యోగసంఘ కార్యదర్శి శ్రీ దేవళ్ల దశరథరామిరెడ్డి ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగ సంఘాధ్యక్షుడుగా, శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ ప్రధానకార్యదర్శిగా, శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎం.వి. నారాయణరావు సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ★

నా భార్య

కోడూరు జ్యోత్స్న

(జననం : 3-7-1937 మరణం : 26-9-77)

26-9-77 తేది సోమవారం మధ్యాహ్నం

3 గంటలకు స్వర్గస్తురాలైనది.

ఆమె

ఉత్తర క్రియలు

6.10.77 బేస్తవారం - నిలుపు

7.10.77 శుక్రవారం - పందిరి

8-10-77 శనివారం - ఎత్తురేవు

పెమ్మారెడ్డిపాళెం నా స్వగృహమున జరుగును.

కోడూరు శ్రీరంగారెడ్డి
పెమ్మారెడ్డిపాళెం.

జనవాణి

(3 వ పేజీ తరువాత)

న్నంతటిని తెచ్చి, ఎద్దులరేవు బ్రిడ్జి ప్రక్కన వున్న వేణుగోపాలస్వామి దేవాలయ స్థలంలో కుమ్మరిస్తున్నారు. ఆ స్థలాలలో ఇళ్ళు కట్టుకొని నివసిస్తున్నవారు ఆ దుర్గంధానికి తట్టుకోలేకున్నారు. పంచాయితీ వారికి ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదు.

ఇట్లా ఎన్నాళ్లు బాధపడాలి? ఎన్నాళ్ళీ దుర్భర వాతావరణంలో నివసించాలి? ఇక రోగాలు ప్రబలమవుతాయి; క్రమక్రమంగా పెరుగుతూ వుంటాయి. ఆరోగ్యశాఖవారైనా తగు జాగ్రత్త తీసుకొంటారని ఆశిస్తున్నాము.

నెల్లూరు —సి. జి. కృష్ణారావు

★

క్యాజువల్ లీవు

నెల్లూరు మునిసిపల్ టీచర్లు క్యాజువల్ లీవు అర్జీని ఆయా స్కూలు హెడ్మాస్టరుకు యిచ్చి, లీవుపొందడం రివాజు, అనాదిగా వస్తున్న అలవాటు. కాని ఇటీవల మునిసిపల్ ఆఫీసు మేనేజరువద్ద లీవు అప్లికేషను దాఖలు చేసుకొని, క్యాజువల్ లీవు పొందాలని మునిసిపల్ కమీషనర్ ఒక ఉత్తర్వు పంపినారని తెలుస్తుంది. ఆ విధంగా లీవు పొందక స్కూలుకు హాజరు కాని వారిమీద కఠినచర్య తీసుకొనబడుతుందని అంటున్నారు.

ఇది టీచర్లకు చాలా ఇబ్బంది కల్గించే విషయం. క్యాజువల్ లీవు అవసరం చెప్పి రాదు. ఏదో అర్జెంటు పని వుంటేనో, లేదా ఒంట్లో బాగులేనపుడో సి. ఎల్. పెట్టారు. ఆ అర్జీని మునిసిపలాఫీసుకు వెళ్లి మేనేజరువద్ద స్వయంగా దాఖలా చెయ్యాలనడం అంత సమంజసంకాదు.

—ఒక టీచరు

★

మేము-మీరు

(8 వ పేజీ తరువాత)

నికిపైగా- ఉన్నారని వ్రాశారు. ఇదికూడా సత్యదూరం. మీ విలేఖరి రాజకీయంగా అర్థం చేసుకోలేక వ్రాశాడో, లేక జన సంఘం అధినత్యాననే పేరుతో పాఠకులను పెడదారి పట్టించాలని చూశాడో అర్థంకాలేదు. మొదట ప్రకటించిన 47మందిలో పూర్వపు జనసంఘానికి చెందిన సభ్యులు పట్టుమాత్రమేనా; శ్రీ జూపూడి యజ్ఞనారాయణ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుని హోదాలో కమిటీలో నియమింపబడ్డారని తెలిస్తే మీ విలేఖరికి పూర్తిగా అర్థమవుతుంది. జనసంఘంవారు సగానికిపైగా ఉన్నారని వ్రాస్తూ, జనసంఘానికిచెందిన శ్రీ కృష్ణమోహనరావును చేసుకోలేదని వ్రాశారు!


కాంగ్రెసు సంక్షోభం సంతృప్తిగా దర్శించడానికి, జనతా జనులవేదిక ఎన్నుకుంటుందో తెలియదని వ్రాశారు. జనవక్షపాత వైఖరితో కూడిన అనుచితవ్యాఖ్య. ఏదోవిధంగా జనతాపార్టీని చిన్నబుచ్చాలనే ఉద్దేశ్యంతో జయప్రకాశ్‌లో ఆయన చెప్పదలచుకున్న దేదో స్పష్టంగా చెప్పలేకపోయాడు.

నెల్లూరు -ఎం. వెంకయ్యనాయుడు
జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు. ★

నిమ్మతోట అమ్మకం

కావలితాలూకా వీరనకల్లు గ్రామంలోని 24 యకరముల తోట అమ్మబడుతుంది. అందు 10½ యకరములలో 450 మంది నిమ్మ, 50 కొబ్బరి, జామాయి మొక్కలును, తక్కినప్రదేశములో సపోటా వగైరాలను జలసమృద్ధమైన 2 పిలకాబావులున్నవి. తోట వయస్సు 5 సం. ఫలసాయమునకు సిద్ధముగావుంది.

—వివరములకు—
డి. యస్. కె. సుబ్రహ్మణ్యశాస్త్రి
జనతాపేట - కావలి.



జననం : 5-10-1914 మరణం : 22-9-1977

గానుగపెంట పిచ్చయ్య

(సర్పంచ్)

పంచాయితీ - జంగాలకండ్రిగ (కోవూరు తాలూకా)

తే 22—9—1977 ది గురువారం స్వర్గస్తులైనారు.

వీరు 30 సంవత్సరములనుండి చెన్నవరపుపాడు గ్రామపంచాయితీకి ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిన ప్రజల మనిషి.

ఉత్తర క్రియలు

తే 2—10—77 ది నిలుపు తే 3—10—77 ది ఎత్తురేవు

— జంగాలకండ్రికలో స్వగృహమున జరుగును —

యం. కామేశ్వరమ్మ	యం. యల్లయ్య
టి. కోటీశ్వరమ్మ	టి. నాగభూషణం
యం. రాజమ్మ	యం. రమణయ్య
యం. సుదర్శనమ్మ	యం. గురునాథం
—కుమార్తెలు.	—అల్లుళ్ళు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)